

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 410 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 4 మే 2025 | వెల : 4/-

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



## ఉగ్రవాదుల్నే కాదు మద్దతుదారుల అంతు కూడా చూస్తాం

- ప్రధాని నరేంద్ర మోదీ
- ఉగ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా పని చేస్తాం
- ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధ వాతావరణ తలపిస్తోంది
- ఈ ఉగ్రవాద చర్య పాకిస్తాన్ భూ భాగం నుంచే జరిగిందేనని బలంగా నమ్ముతున్న భారత్

# హామీలు సరే.. ఆచరణ ఎప్పుడు?

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచితాల మీద ఉచితాలు ప్రకటించారు.
- ఏకంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియాగాంధీ లాంటి వారిని పిలిపించి డిక్లరేషన్లు ప్రకటించారు
- వాస్తవానికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో రేవంత్ రెడ్డికి తెలుసు
- ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్లే నాటి కెసిఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం షాపులు ఏర్పాటు చేసింది.
- అమలు ఉన్న పథకాలు కూడా అంతంతమాత్రంగానే ప్రజలకు చేరువవుతున్నాయి.



హైదరాబాద్

తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచితాల మీద ఉచితాలు ప్రకటించారు. ఏకంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియాగాంధీ లాంటి వారిని పిలిపించి డిక్లరేషన్లు ప్రకటించారు. కానీ వాటి అమలులో మాత్రం మీన మేషాలు లెక్కిస్తున్నారు. వాస్తవానికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో రేవంత్ రెడ్డికి తెలుసు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్లే నాటి కెసిఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం షాపులు ఏర్పాటు చేసింది. గడువు ముగియకముందే ముందుగానే వైన్ షాపుల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానించింది. తద్వారా అప్పటి ఎన్నికల్లో నెగ్గడానికి ప్రణాళికలు రూపొందించింది. కానీ ఆ ఎన్నికల్లో ప్రజలు వేరే విధంగా తీర్పు ఇవ్వడంతో భారత - మిగతా3లో



## స్కాములు చేసిన వారిని వదలం

- మంత్రి సీతక్క మాస్ వార్నింగ్
- గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తాం
- తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్నంగా అమలు చేస్తాం




## వ్యాక్సిన్ తీసుకున్నా.. ఏడేళ్ల చిన్నారికి రేబిస్ వ్యాధి

- వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత కూడా ఆమెకు రేబిస్ సోకినట్లు గుర్తింపు
- వ్యాక్సిన్ చివరి డోసు తీసుకోవడానికి ముందు వ్యాధి నిర్ధారణ

## పాక్‌పై మరిన్ని ఆంక్షలు..

- పాకిస్తాన్ ఓడలపై భారత్ నిషేధం
- అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీ నిలిపివేత
- వాయు, ఉపరితల మార్గాల్లో వచ్చే మెయిల్స్, పార్శిళ్లపై ఆంక్షలు
- జాతీయ భద్రతా సమస్యల నేపథ్యంలో ఈ నిర్ణయం
- అంతకుముందు పాక్ నుంచి వచ్చే అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించిందిన విషయం తెలిసిందే



# రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనతో ఏం సాధించారు

- రైతు బీమా పథకాన్ని రేవంత్ సర్కార్ నిర్వీర్యం చేయడం దుర్మార్గం
- ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, రైతు కుటుంబాలకు శాపంగా మారుతున్నది.
- అసలు రాష్ట్రంలో రైతు బీమా పథకం కొనసాగుతున్నదా?
- ఫిబ్రవరి నెలలోనే చెల్లించాల్సిన రూ. 775 కోట్ల ప్రీమియం మూడు నెలలుగా ప్రభుత్వం చెల్లించకపోవడం శోచనీయం




హైదరాబాద్

ఏ కారణంతో అయినా, రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన రైతు బీమా పథకాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వీర్యం చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. ఫిబ్రవరి నెలలోనే చెల్లించాల్సిన రూ. 775 కోట్ల ప్రీమియం మూడు నెలలుగా ప్రభుత్వం చెల్లించకపోవడం శోచనీయం అని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, రైతు కుటుంబాలకు శాపంగా మారుతున్నది. అసలు రాష్ట్రంలో రైతు బీమా పథకం కొనసాగుతున్నదా? లేదా అటకెక్కించారా అనే అనుమానం కలుగుతుంది. వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టారు, యాసంగి పైసలు ఎప్పుడు ఇస్తారు అని మేము అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు.. మార్చి 31వ తేదీ లోగా మొత్తం చెల్లిస్తామని చెప్పి మాట తప్పారు. మొత్తంగా రైతు - మిగతా3లో

## నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి



- దీనిలో మరో మాట లేదు: మంత్రి పొంగులేటి
- గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలి
- "తప్పు జరిగిందని చెబితే చాలు.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.


## ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ టాప్

- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శనం
- రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశం
- సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదు



హనుమకొండ

ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీకి మించిన - మిగతా3లో



## బీ కేర్‌ఫుల్

- పలు రాష్ట్రాల్లో పిడుగుల వాన
- భారత వాతావరణ కేంద్రం హెచ్చరిక
- ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన కూడా పడే అవకాశం ఉంది




## శరవేగంగా బుల్లెట్ రైలు స్టేషన్ పనులు

- బి3 బేస్‌మెంట్ స్థాయి, స్టేషన్ గోడల బలోపేతం పూర్తయింది
- అదే సమయంలో సొరంగం పనులు చాలా వేగంగా జరుగుతున్నట్లు వెల్లడి : రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

# ఉగ్రవాదుల్నే కాదు మద్దతుదారుల అంతు కూడా చూస్తాం

**న్యూఢిల్లీ:** ఉగ్రవాదుల్ని, వారి మద్దతు దారుల అంతు చూస్తామని మరోసారి హెచ్చరించారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. మానవాళికి ఉగ్రవాదం అనేది అతి పెద్ద వినాశనకారి అని పేర్కొన్న మోదీ.. ఉగ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఉగ్రదాడి తర్వాత మోదీ మాట్లాడుతూ.. పహల్గామ్ పై ఘటనకు బాధ్యులైన వారిని ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రస్తక్తే లేదన్నారు. వారిని మట్టిలో కలిపేస్తామంటూ మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. తాజాగా మరోసారి ఉగ్రచర్యలకు సంబంధించి హెచ్చరికలు జారీ చేశారు. శనివారం అంగోలా అధ్యక్షుడు మాన్యుయెల్ గొంకాల్వ్స్ లౌరెంకోతో కలిసి జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మోదీ.. ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా మాన్యుయెల్ గొంకాల్వ్స్ లౌరెంకో భారత్ కు వచ్చిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి



అనంతరం భారత్, పాకిస్తాన్ ల మధ్య యుద్ధ వాతావరణ తలపిస్తోంది. ఈ ఉగ్రవాద చర్య పాకిస్తాన్ భూ భాగం నుంచే జరిగిందేనని బలంగా నమ్ముతున్న భారత్.. ఆ మేరకు ఆంక్షలు విధిస్తూ వస్తోంది. పాకిస్తాన్ ను అష్టదిగ్బంధనం చేసి ఉక్కిరి బిక్కిరి చేసే యత్నాలను ఇప్పటికే భారత్ ప్రారంభించింది. పాకిస్తాన్ పౌరులు భారత్ ను విడిచి వెళ్లిపోవాలనే ఆదేశాల దగ్గర్నుంచి పలు నిషేధాజ్ఞల్ని భారత్ అమలు చేస్తూ వస్తోంది. సింధూ జలాలను పాక్‌కు వెళ్లకుండా నిలిపివేయడం, భారత్‌లో పాకిస్తాన్‌కు చెందిన ప్రముఖుల యూట్యూబ్ చానెళ్ల నిలిపివేత, భారత్ జలాల్లోకి పాక్ ఓడలు రాకుండా నిషేధం, పాక్ దిగుమతులపై నిషేధం ఇలా పలు రకాలైన ఆంక్షలతో పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు అసువులు బాసిన నేపథ్యంలో భారత్ తీవ్రంగా స్పందించింది. పాకిస్తాన్ కు ఒకవైపు హెచ్చరికలు పంపుతూనే, ఏ క్షణంలో ఏం జరిగిన భారత బలగాలు సిద్ధంగా ఉండాలనే స్వేచ్ఛను కూడా వారికి అప్పగించింది. దాంతో పాకిస్తాన్ ఏమైనా కవ్వింపు చర్యలకు పాల్పడి యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తే అందుకు బదులు తీర్చుకునేందుకు భారత్ సిద్ధంగా ఉంది.

# పాక్‌పై మరిన్ని ఆంక్షలు

**ఢిల్లీ:** పెహల్‌గామ్ ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇస్లామాబాద్‌కు షాకులమీద షాకులిస్తోంది. దాయాది దేశంతో ఉన్న అన్ని సంబంధాలను తెంచుకుంటోంది. ఇప్పటికే పలు ఒప్పందాలను నిలిపివేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా పాక్‌పై పలు కఠిన ఆంక్షలను విధిస్తోంది. తాజాగా పాక్ నుంచి వచ్చే అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీని నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వాయు, ఉపరితల మార్గాల్లో వచ్చే మెయిల్స్, పార్శిళ్లపై ఆంక్షలు విధించింది. ఈ మేరకు కేంద్ర కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. అంతకుముందు పాక్ నుంచి వచ్చే అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించిందిన విషయం తెలిసిందే.



**పాకిస్థాన్ షిప్‌లను నిషేధించిన భారత్**

పాకిస్థాన్ షిప్‌లు భారత జలాలతోపాటు పోర్టుల్లోకి ప్రవేశించడాన్ని భారత్ నిషేధించింది. పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ శనివారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. 'పాకిస్థాన్ జెండా కలిగిన ఓడలు భారతదేశంలోని ఏ పోర్టులోకి ప్రవేశించడానికి అనుమతించబోం. అలాగే భారతీయ షిప్‌లు పాకిస్థాన్‌లోని ఏ పోర్టును సందర్శించకూడదు' అని ఆ ఉత్తర్వులో పేర్కొంది. జాతీయ భద్రతా సమస్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ తెలిపింది. 'భారతీయ ఆస్తుల భద్రత, సరుకు రవాణా, అనుసంధాన మౌలిక సదుపాయాల ప్రయోజనాల కోసం, భారత షిప్పింగ్ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ చర్య తీసుకున్నాం' అని ఆ ఉత్తర్వులో పేర్కొంది. అదేవిధంగా తమ షిప్‌లు కూడా పాక్ జలాలు, పోర్టులవైపు వెళ్లొద్దని సూచించింది.

**పాకిస్తాన్ ఓడలపై భారత్ నిషేధం**

పాకిస్తాన్‌కు భారత్ వరుస షాకులిస్తోంది. ఇవాళ పాకిస్తాన్ ఓడలపై కేంద్రం నిషేధం విధించింది. ఈ మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ నోటిఫకేషన్‌లో పాకిస్తాన్ జెండా ఉన్న ఏ ఓడ భారత జలాలలోకి, పోర్టుల్లోకి ప్రవేశించవద్దని ఆదేశించింది. భారత ఓడలేవి పాకిస్తాన్ పోర్టుల్లోకి వెళ్ళొద్దని సూచించింది. భారత్ ఆస్తులను, కార్గో , మౌలిక సదుపాయాలను రక్షించే క్రమంలో ఓడరేవుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుందని వెల్లడించింది. పాకిస్తాన్ విమానాలకు ఇప్పటికే గగనతలం నిషేధం విధించింది భారత్. తాజాగా సముద్ర మార్గాన్ని సైతం బ్యాన్ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇలా పాక్ అన్ని మార్గాల్లో నిషేధం విధిస్తూ అష్ట

# రష్యా విక్టరీ డే వేడుకలు.. రాజ్‌నాథ్ కూడా వెళ్లకపోవచ్చు..

**ఇంటర్నెట్‌డెస్క్:** రష్యా నిర్వహించనున్న విక్టరీ డే వేడుకల్లో భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా పాల్గొనకపోవచ్చని తెలుస్తోంది. రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌ను పంపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నట్లు కనిపిస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా విక్టరీ డే పేరుతో రష్యా ఏటా వేడుకలు జరుపుతుంది. మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో మే 9న భారీ స్థాయిలో సైనిక కవాతు నిర్వహిస్తారు. 80వ వార్షికోత్సవం సందర్భంగా ఈసారి మిత్ర దేశాధినేతలను పుతిన్ ఆహ్వానించారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి మోదీకి ఆహ్వానం అందింది. అయితే భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ మాస్కో పర్యటనకు మోదీ వెళ్లడం లేదు. ఆయన రావట్లేదని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ వెల్లడించింది. ఆ తర్వాత రాజ్‌నాథ్ వెళ్లారని వార్తలు వచ్చినా, ఇప్పుడు ఆయన పర్యటన కూడా రద్దయినట్లు తెలుస్తోంది. కాగా, ఈ వేడుకల్లో పాల్గొననున్నట్లు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.






## వ్యాక్సిన్ తీసుకున్నా.. ఏడేళ్ల చిన్నారికి రేబిస్ వ్యాధి

తిరువనంతపురం: కేరళలో ఏడేళ్ల బాలికకు రేబిస్ వ్యాధి సోకింది. ఆ అమ్మాయిని తిరువనంతపురంలోని శ్రీ అవిత్తమ్ తిరునల్ ఆస్పత్రిలోచేర్పించారు. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత కూడా ఆమెకు రేబిస్ సోకినట్లు గుర్తించారు. వ్యాక్సిన్ చివరి డోసు తీసుకోవడానికి ముందు వ్యాధి నిర్ధారణ జరిగింది. నెల రోజుల క్రితం ఆ అమ్మాయిని ఇంటి ముందు ఓ కుక్క కరిచింది. ఆ సమయంలో ఆమె పేరెంట్స్ వెంటనే హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లారు. ఆ తర్వాత తాలూక ఆస్పత్రికి తీసుకుపోయారు. గాయాలన్నీశుభ్రం చేసి ఆ పాపకువ్యాక్సిన్ ఇచ్చారు. జ్వరం వస్తున్నట్లు ఆ అమ్మాయి ఓ వారం క్రితం ఫిర్యాదు చేసింది. అవిత్తమ్ తిరునల్ ఆస్పత్రికి ఆ చిన్నారిని తరలించారు. కొన్ని రోజుల క్రితం ఆరేళ్ల చిన్నారి కూడా రేబిస్ వ్యాధితో మలప్పురంలో చనిపోయింది. కుక్కలు దాడి చేసినప్పుడు ఒకవేళ వాటి దంతాలు రక్తనాళాలకు దిగితే అప్పుడు రేబిస్ ఇన్‌ఫెక్షన్ తీవ్రంగా ఉంటుందని అవిత్తమ్ తిరునల్ ఆస్పత్రి డాక్టర్ బిందు తెలిపారు.

## పహల్గాం ఉగ్రదాడి.. చెన్నై నుంచి కొలంబో వెళ్లిన విమానంలో అనుమానితులు?




**కొలంబో:** పహల్గాంలో కాల్పులు జరిపిన ఉగ్రవాదులు కొలంబో చేరుకున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి. కొలంబో ఎయిర్‌పోర్టులో భారీ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిం చారు. చెన్నై నుంచి కొలంబో వెళ్లిన విమానంలో ఎయిర్ పోర్ట్ సిబ్బంది, స్థానిక పోలీసులు తనిఖీలు చేపట్టారు. భారత్ నిఘా వర్గాల సమాచారంతో సోదాలు చేపట్టారు. శ్రీలంక ఎయిర్‌లైన్స్ చెందిన యూఎల్ 122 విమానంలో చేపట్టిన విస్తృత తనిఖీల్లో ఆరుగురు అనుమానితులను పోలీసులు అదుపులో తీసుకున్నారు. పహల్గాం దాడితో సంబంధాలు న్నట్లు అనుమానం వ్యక్తమవుతున్నాయి. కాగా, పహల్గాం ఉగ్రదాడిపై ఎన్ఐఏ (జాతీయ దర్యాప్తు సంస్థ) తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఇప్పటివరకు 3వేల మందికి పైగా ఎన్ఐఏ విచారించింది. ఇప్పటికే 90 మంది ఓవర్ గ్రౌండ్ వర్కర్లపై కేసులు నమోదుచేసింది. 100కుపైగా ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. రేపు(ఆదివారం) కేంద్ర హోంశాఖకు నివేదిక ఇవ్వనుంది. ఈ కేసులో భాగంగా 2023లో రాజౌరీలో జరిగిన ఉగ్రదాడి కేసులో అరెస్టయిన ఇద్దరు వ్యక్తుల్ని ప్రశ్నించింది. ప్రస్తుతం జమ్మూలోని కోట్ భల్వాల్ జైల్లో ఉన్న లష్కరే తోయిబా ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ నిస్సార్ అహ్మద్, ముస్తాక్ హుస్సేన్‌ను విచారించింది. పహల్గాం ఉగ్రదాడిలో వీరికి సంబంధాలు ఉన్నాయా? అనే అనుమానంతోనే వారిని ఎన్ఐఏ అధికారులు విచారించినట్లు సమాచారం. పహల్గాం దాడి ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తులోపలు సంచలన విషయాలు వెలుగులో వస్తున్నాయి. ఈ దాడి వెనుక పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబా, పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొంది. లష్కరే తోయిబా ఉగ్రవాదులే ఈ దాడికి పాల్పడినట్లు తేల్చింది. ఈ దాడికి పాకిస్థాన్‌లోని లష్కరే ప్రధాన కార్యాలయంలోనే ప్లాన్ చేసినట్లు ఎన్ఐఏ వెల్లడించింది.

## బీ కేర్‌ఫుల్..



దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరిగా అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించింది. రాజస్థాన్, మధ్యప్రదేశ్ విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఒడిశా, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు రాజస్థాన్ మొదలు పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఒడిశా, బీహార్ మీదుగా గంగాపరివాహక పశ్చిమబెంగాల్ వరకు పిడుగుల వాన పడే ప్రమాదం ఉందని ఐఎండీ పేర్కొంది. పైన పేర్కొన్న అన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన కూడా పడే అవకాశం ఉందని తెలిపింది. అదేవిధంగా అసోం, కర్ణాటక, ఉత్తరాఖండ్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో జల్లులు కురుస్తాయని వెల్లడించింది. ఆయా ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని తెలిపింది.

## ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.. కర్రీ, సాంబార్ సరిగా చేయలేదని..



తినే తిండికోసం ఓ వ్యక్తి ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను చంపేశాడు. అది కూడా కర్రీ, సాంబార్ సరిగా లేదని ఆమెను పొట్టన పెట్టుకున్నాడు. ఈ సంఘటన కర్ణాటకలోని బాగల్కోట్ జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిసిన వివరాల మేరకు.. కర్ణాటక, బాగల్కోట్ జిల్లా, ముగలఖోడకు చెందిన బీరప్ప పూజారీ కొన్నేళ్ళ క్రితం బెల్గాం జిల్లా, వాడగోల గ్రామంలోని బంధువుల ఇంట్లో ఉండి చదువుకుంటూ ఉండేవాడు. అక్కడ అతడికి శక్తిత అనే యువతితో పరిచయం అయింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. వీరి ప్రేమ సంగతి ఇంట్లో వాళ్లకు తెలిసింది. ఒకే కులానికి చెందిన వారు కావటంతో వీరి పెళ్లికి ఇరు కుటుంబాల వారు ఒప్పుకున్నారు. గత సంవత్సరం వీరి పెళ్లి ఘనంగా జరిగింది. అప్పటినుంచి వీరిద్దరూ ముగలఖోదలోనే ఉంటున్నారు. పెళ్లయిన కొన్ని నెలల పాటు ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. తర్వాతి నుంచి ఇద్దరి మధ్యా చిన్న చిన్న గొడవలు అవుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 29వ తేదీన కర్రీ, సాంబార్ విషయంలో భార్యా భర్తల మధ్య గొడవ మొదలైంది. కర్రీ, సాంబార్ సరిగా లేదని బీరప్ప భార్యను తిట్టాడు. దీంతో గొడవ మొదలైంది. ఆ గొడవ కొద్ది సేపటికే తారాస్థాయికి చేరింది. భార్య మాటకు మాట సమాధానం చెప్పటంతో బీరప్ప తట్టుకోలేకపోయాడు. ఆమెను కిందపడేసి గుండెలపై కూర్చొన్నాడు. తర్వాత గొంతు నులిమి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శక్తిత మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మర్డర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారిస్తున్నారు. అయితే, కర్రీ, సాంబార్ కోసం ఈ హత్య జరగలేదని పోలీసులు భావిస్తున్నారు. బీరప్పకు వేరే మహిళలతో సంబంధం ఉన్నట్లు సమాచారం అందింది. ఈ కారణంతో ఇద్దరికీ గొడవ అయినట్లు తెలుస్తోంది. అన్ని కోణాల్లోంచి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శరవేగంగా బుల్లెట్ రైలు స్టేషన్ పనులు



**ముంబై :** ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బికెసి) వద్ద బుల్లెట్ రైలు స్టేషన్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. శనివారం బికెసి వద్ద నిర్మాణంలో ఉన్న భూగర్భ స్టేషన్‌ను వైష్ణవ్ సందర్శించి, క్షేత్రస్థాయి పనుల పురోగతిని సమీక్షించారు. 500 కి.మీ.లకు పైగా పొడవైన ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టును అమలు చేస్తున్న నేషనల్ హై-స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సిఎల్) అధికారులు, సెంట్రల్ రైల్వే అలాగే వెస్ట్రన్ రైల్వే ప్రతినిధులతో కలిసి పనుల పురోగతిని వైష్ణవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బికెసిలోని బుల్లెట్ రైలు ప్రారంభ స్టేషన్‌లో పనులు చాలా వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. బి3 బేస్‌మెంట్ స్థాయి, స్టేషన్ గోడల బలోపేతం పూర్తయిందని చెప్పారు. అదే సమయంలో సొరంగం పనులు చాలా వేగంగా జరుగుతున్నట్లు వెల్లడించారు. సొరంగం భాగం దాటి, భూసేకరణ తర్వాత మహారాష్ట్ర విభాగంలో కొనసాగుతున్న అన్ని పనులు అధిక వేగంతో కొనసాగుతున్నట్లు తెలిపారు.

**బహుళ అంతస్తులుగా బీకేసీ స్టేషన్**

బీకేసీలో ప్రపంచ స్థాయి స్టేషన్‌ను బహుళ అంతస్తుల్లో నిర్మించడానికి పనులు జరుగుతున్నట్లు చెప్పారు. కార్యాచరణ ప్రాంతాలు బి1 నుండి బి3 స్థాయిల్లో ఉంటాయని, బి3 రైలు పార్కింగ్ ప్రాంతంగా, బి2 కార్యాచరణ విధుల నిర్వహణ, గ్రౌండ్ లెవల్‌తో కూడిన బి1 ప్రయాణీకులకు సేవలు అందిస్తుందన్నారు. బికెసి బుల్లెట్ రైలు స్టేషన్‌లో తవ్వకం పనుల్లో దాదాపు 76 శాతం పూర్తయినట్లు ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సిఎల్ అధికారులు తెలిపారు. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ కారిడార్ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.1.08 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది. వాటా ఒప్పందం ప్రకారం, భారత ప్రభుత్వం రూ.10 వేల కోట్లు, గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాలు ఒక్కొక్కటి రూ.5 వేల కోట్లు విరాళంగా ఇస్తాయి. మిగిలిన నిధులు జపాన్ నుండి 0.1 శాతం వడ్డీకి రుణం ద్వారా అందించబడుతుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గత వారం ఈ ప్రతిష్టాత్మక బుల్లెట్ రైలు ప్రాజెక్టు 2028 నాటికి పనిచేయడం ప్రారంభిస్తుందని చెప్పారు.

# రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనతో ఏం సాధించారు

-మొదటిపేజీ తరువాయి

బంధు పథకాన్ని ప్రశ్నార్థకం చేశారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రుణమాఫీ హామీ విషయంలో మేము వెంటబడితే దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పారు. సగం మందికి కూడా రుణమాఫీ చేయకుండా రైతుల ఉసురుపోసుకున్నారు. ఇప్పుడు రైతు కుటుంబాలకు ధీమా ఇచ్చే రైతు బీమా పథకాన్ని లేకుండా చేస్తున్నారు. ఇంతకంటే అమానుషం ఏమైనా ఉంటదా? ఇది కచ్చితంగా రైతు వ్యతిరేక ప్రభుత్వమే. పాలన గాలికి వదిలేసి గాలి మోటార్లలో చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి, మంత్రులకు రైతు కుటుంబాల కన్నీళ్లు కనిపించడం లేదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

వివిధ కారణాలతో గడిచిన మూడు నెలల్లో సుమారు వందకు పైగా రైతులు చనిపోయినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడంతో ఆయా కుటుంబాలకు రైతు బీమా సాయం అందకుండా పోయింది. ఒకవైపు కుటుంబ పెద్దను కోల్పోయి, మరోవైపు రైతు బీమా అందక ఆ కుటుంబాలు తీవ్ర మానసిక వేదనను అనుభవిస్తున్నాయి. రైతు కుటుంబాలకు ప్రభుత్వమే రూ. 5 లక్షలు చెల్లించి, ఎల్ఐసీకి పెండింగ్‌లో ఉన్న ప్రీమియం తక్షణం కట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనతో తెలంగాణకు ఏం సాధించారు.. హరీష్‌రావు ప్రశ్నల వర్షం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఇవాళ(శనివారం) ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం




దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటుందని హరీష్‌రావు మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా నరేగా పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

# దోస్త్.. నోటిఫికేషన్ రెడీ

**హైదరాబాద్ :** తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో వివిధ కోర్సుల్లో 2025-25 విద్యాసంవత్సరం ప్రవేశాలకు సంబంధించి దోస్త్ నోటిఫికేషన్ మే 2న వెలువడింది. జూన్ 23 వరకు మొత్తం మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ కొనసాగనుంది. విద్యార్థులు మొదటి విడతలో రూ.200 చెల్లించాలి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇక రెండు, మూడో విడతల్లో రూ.400 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. 21 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్లు నిర్వహించి, మే 10 నుంచి 22 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం ఇవ్వనున్నారు. విద్యార్థులకు మే 29న సీట్లను కేటాయించనున్నారు. అదేవిధంగా మే 30 నుంచి జూన్ 8 వరకు రెండో విడత రిజిస్ట్రేషన్లు నిర్వహించి, మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించనున్నారు. రెండో విడత సీట్లను జూన్ 13న కేటాయించనున్నారు. ఇక చివరి విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియను జూన్ 13 నుంచి 19 వరకు నిర్వహించి.. జూన్ 13 నుంచి 19 మధ్య వెబ్‌ఆప్షన్లు నమోదుచేసుకోవచ్చు. వీరికి జూన్ 23న సీట్లను కేటాయించనున్నారు. ప్రవేశాల ప్రక్రియ పూర్తయిన తర్వాత జూన్ 30 నుంచి డిగ్రీ కాలేజీల్లో తరగతులు ప్రారంభంకానున్నాయి. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం 'దోస్త్' ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గత విద్యాసంవత్సరానికి సంబంధించి 'దోస్త్' ప్రవేశాల పరిధిలో రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో 1054 డిగ్రీ కాలేజీలుండగా, వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, నాన్ దోస్త్ కాలేజీలు 63 ఉన్నాయి. మిగిలినవి ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 3,86,544 డిగ్రీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీబీఎం, బీసీఏ తదితర కోర్సుల్లోని సీట్లను దోస్త్ ద్వారా భర్తీచేస్తారు.

**దోస్త్ 2025 షెడ్యూలు..**



మొత్తం మూడు విడతల్లో డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ చేపట్టనున్నారు. డిగ్రీలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం హానర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీబీఎం, బీసీఏతో పాటు ఇతర కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు.

మొదటి దశ ప్రవేశాలు ఇలా..

మే 3 నుంచి 21 వరకు దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించనున్నారు.

రిజిస్ట్రేషన్ పూర్తిచేసిన విద్యార్థులకు మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించనున్నారు.

విద్యార్థులకు మే 29న మొదటి విడత డిగ్రీ సీట్లను కేటాయించనున్నారు.

**రెండో దశ ప్రవేశాలు ఇలా..**

రెండో విడత దోస్త్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మే 30 నుంచి జూన్ 8 వరకు కొనసాగనుంది.

రెండో విడత వెబ్ ఆప్షన్లకు మే 30 నుంచి జూన్ 9 వరకు అవకాశం కల్పించనున్నారు.

విద్యార్థులకు జూన్ 13న రెండో విడత డిగ్రీ సీట్లను కేటాయిస్తారు.

**మూడో విడత ప్రవేశాలు ఇలా..**

దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ జూన్ 13న ప్రారంభంకానుంది.

విద్యార్థులు జూన్ 19 వరకు దరఖాస్తులు సమర్పించాలి.

చివరి విడత వెబ్ ఆప్షన్లకు జూన్ 13 నుంచి 19 వరకు నిర్వహించనున్నారు.

విద్యార్థులకు జూన్ 23న మూడో విడత డిగ్రీ సీట్లను కేటాయిస్తారు.

జూన్ 30 నుంచి కళాశాలల్లో తరగతులు ప్రారంభంకానున్నాయి.

# అడ్డగోలు నిర్మాణాలు

**హైదరాబాద్ :** భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని కేటాయించి ఆ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేలా ప్రభుత్వం కృషి చేస్తుంటే కొందరు ఇదే అదనుగా భావించి సర్కారు భూమిలో వాణిజ్య




దుకాణాలను, భవనాలను ఏర్పాటు చేసుకొని దర్జాగా లబ్ధిపొందుతున్నారు.. దీనిని నివారించాల్సిన గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారులు మామూళ్ళ మత్తులో ఊగిపోతూ చూసీచూడనట్లు వ్యవహరిస్తు న్నారు పైగా రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయం టూ అధికారులను బెదిరిస్తూ దర్జాగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా నిబంధనలకు విరు ద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా సర్కారు భూమిలో వాణిజ్య దుకాణాలు, భవనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇదేమిటని అడిగే నాథుడు లేకపోవడంతో వారు అడిందే ఆట పాడిందే పాటలా కొనసాగుతోంది. వివరాల్లోకి వెళ్తే.. కొండాపూర్ మండలం సీహెచ్ కోనాపూర్ గ్రామ శివారులోని గేట్ వద్ద సర్వే నం బర్ 54లో గల ప్రభుత్వ భూమిని గతంలో వీరేశం యాదవ్ అనే వ్యక్తికి సాగు చేసుకోవడానికి కొంత భూమిని కేటాయించారు. కాగా గత నాలుగైదు సంవత్సరాల క్రితం సదరు లబ్ధిదారుడు ఆ భూమిని సాగు చేయకుండా ఆ స్థలంలో ఎలాంటి అనుమతి లేకుండా భవనం నిర్మించుకున్నారు. అంతేగాకుండా రేకులతో వాణిజ్య దుకాణాలను ఏర్పాటు చేసి కిరాయికి ఇవ్వడం జరిగింది. ఈ నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు కూడా తీసుకోకుండా తనను అడిగేవారు లేరంటూ దర్జాగా అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఇందుకు తగ్గట్టు సంబంధిత అధికా రులు సైతం అతనికే వత్తాసు పలకడంతో అడ్డూఅదుపు లేకుండా పోయిం ది. ప్రభుత్వం కేటాయించిన భూమిలో కేవ లం సాగు మాత్ర మే చేసుకోవాలనేది నిబంధన. ఒకవేళ లబ్ధిదారుడు సాగు చేసుకోని పక్షంలో ఆ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీ నం చేసుకోవాలి. కానీ ఇక్కడ అధికారులు, రాజకీయ నాయకుల అండదండలతో సద రు లబ్ధిదారుడు దర్జాగా భవనాన్ని నిర్మించడమే కాకుండా వాణిజ్య దుకాణాలను కూడా ఏర్పాటు చేసుకొని కావల్సినంత రాబడి పొందుతున్నాడు. ప్రభుత్వ భూమి లో యథేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నా అధికారులు కన్నెత్తి చూడలేదు. ఎందుకని ఆరా తీస్తే కిందిస్థాయి నుండి ఎమ్మెల్యే వరకు అండదండలు ఉన్నాయని అధికారులే చెప్ప డం విశేషం. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన అతనిపై చర్యలు తీసుకోక పోవడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదుపంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా పంచాయతీ అధికారులు ఎందుకు చర్యలు తీసు కోలేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు మామూళ్ళకు తలొగ్గి అక్రమ నిర్మా ణాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు నేరం..**

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేసినట్లు మా దృష్టికి రాలేదు. తాను ఇటీవలే బాధ్యతలు తీసుకున్నాను. అయినా ప్ర భుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టడం నేరం. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు, వ్యాపారం చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటాంనోటీసులు జారీ చేస్తాం సర్వే నంబర్ 54లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన విషయంలో విచారణ చేపడుతున్నాం. వీరేశం యాదవ్కు నోటీసులు జారీ చేస్తాం. ఎవరైనా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామంటున్నారు అధికారులు

## ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ టాప్

-మొదటిపేజీ తరువాయి

సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు.

## స్కాములు చేసిన వారిని వదలం..

**మహబూబాబాద్:** గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు. శనివారం కొత్తగూడ మండలం బత్తులపల్లిలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్నంగా అమలు చేస్తామని ప్రకటించారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రపంచ దేశాల సుందరీమణులను ఆహ్వానిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

బడుగు బలహీనవర్గాలకు చెందిన నేత దామోదర సంజీవయ్య అని టీపీసీసీ మాజీ చీఫ్ వీ. హనుమంతురావు కొనియాడారు. శనివారం నాడు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మే 7వ తేదీన దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడానికి పార్టీ ముఖ్య నేతలు అంతా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహ ఆవిష్కరణ కోసం అదే రోజు వారి గ్రామానికి వెళ్తున్నానని తెలిపారు. సొంత ఇల్లు లేని ఏకైక ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య అని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దామోదర సంజీవయ్య అందించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో బలహీన వర్గాల కోసం దామోదర సంజీవయ్య ఎనలేని కృషి చేశారని ఉద్ఘాటించారు. నెక్లెస్ రోడ్డులో ఉన్న సంజీవయ్య విగ్రహానికి నివాళులు అర్పించడానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, శ్రేణులు భారీగా హాజరుకావాలని హనుమంతురావు కోరారు.

## నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి

**హైదరాబాద్:** గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలని ఇంజినీర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎక్కడ తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజినీర్లదే అన్నారు. న్యాక్‌లో 390 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి మంత్రి ఆర్డర్ కాపీలు అందజేసి మాట్లాడారు. "తప్పు జరిగిందని చెబితే చాలు.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. టోల్‌ఫ్రీ నెంబర్ ఇస్తాం.. దానికి ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చు. నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి.. దీనిలో మరో మాట లేదు. ఇళ్ల నిర్మాణంలో ఆధునిక సాంకేతికత వాడుతున్నాం. ఫేజ్-1 నుంచి ఫేజ్-4 వరకు జాగ్రత్తగా సిఫారసు చేయాలి. అర్హులను ఎంపిక చేసేటప్పుడు అన్ని విషయాలూ పరిశీలించాలి. ఇళ్ల నిర్మాణంలో చిన్న ఫిర్యాదు వచ్చినా ఊరుకునేది లేదు" అని పొంగులేటి తెలిపారు

## హామీలు సరే..

## ఆచరణ ఎప్పుడు?

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర సమితికి తల బొప్పి కట్టింది. ఇక నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చింది. వాటిల్లో కొన్ని మాత్రమే అమలులో పెట్టింది. అమలు ఉన్న పథకాలు కూడా అంతంతమాత్రంగానే ప్రజలకు చేరువవుతున్నాయి. ఇక ఇదే విషయాన్ని ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ప్రస్తావిస్తే.. కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడికి దిగుతోంది. ఇది ఊహించిన పరిణామమే అయినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సరికొత్త పల్లవి అందుకుంది.ఇటీవల జరిగిన ప్రతి సమావేశంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతున్నారు. చివరికి ఆర్టీసీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరితే.. తెలంగాణ ఆర్టీసీ ఇప్పుడిప్పుడే బాగుపడుతోందని.. కార్మికులు సమ్మెకు దిగితే నష్టం తీవ్రంగా వాటిల్లుతుందని వాపోయారు. కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఇప్పుడు ఏమాత్రం బాగోలేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్లే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతున్నామని రేవంత్ రెడ్డి పదేపదే వ్యాఖ్యానిస్తున్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగో లేనప్పుడు.. అని హామీలు ఎవరు ఇవ్వమన్నారు? ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించమని ఎవరు చెప్పారు? నాడు అవుటర్ రింగ్ రోడ్డు ను లీజుకు ఇచ్చినప్పుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ఆర్థిక పరిస్థితిని లెక్కలతో సహా వివరించారు. మరి అధికారంలోకి వచ్చినప్పుడు ఇచ్చిన హామీలు మొత్తం అమలు చేయాలంటే డబ్బులు ఉండాలనే విషయం రేవంత్ రెడ్డికి తెలియదా.. అంటే అధికారం కోసం ఎన్ని హామీలైనా ఇస్తారా? చివరికి ఓట్లు వేయించుకొని ప్రజలను వెర్రివాళ్లను చేస్తారా? అంటూ రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.. ప్రతి సమావేశంలోనూ బడ్జెట్ పద్మనాభం లాగా లెక్కలు వేయడం.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెప్పడం.. పరిపాటిగా మారిపోయిందని.. రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హామీల అమలుపై దృష్టి సారించాలని సూచిస్తున్నారు.

## ఈ మామిడి కాయల కోసం బౌన్సర్లు...

**ఖమ్మం :** కిలో మామిడి పండ్ల రేటు ఎంత ఉంటుంది..? రూ.200 లేదా రూ.300 రూపాయలు ఉంటుంది. కానీ ఒక్కసారి ఊహించుకోండి... ఒక కిలో మామిడి పండ్ల ధర అక్షరాలా మూడు లక్షల రూపాయలు.. పలుకుతోంది. వినడానికి ఎంతో ఆశ్చర్యంగా ఉంది కదూ? అంత పెద్ద మొత్తంలో ధర పలకడానికి ఆ మామిడి పండ్లలో అంత ప్రత్యేకత ఏముందో తెలుసుకోవాలని ఉందా..? అయితే దీనిని మీరు కచ్చితంగా తెలుసుకోవాల్సిందే.. ఆ అరుదైన మామిడి పండ్లనే 'మియాజాకీ' అంటారు. వాటికున్న డిమాండ్‌ను బట్టి ధర ఒక్కోసారి కిలో మూడు లక్షల రూపాయల వరకు పలుకుతుంది.ఈ అద్భుతమైన విషయాన్ని తెలుసుకున్న ఖమ్మం నగరానికి చెందిన ఓ రైతు కరోనా లాక్‌డౌన్ సమయంలో ఒక ఆసక్తికరమైన ఆలోచన చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇంత డిమాండ్ ఉన్న ఈ మామిడిని మన నేలపై పండిస్తే ఎలా ఉంటుందని ఆలోచించి వెంటనే రంగంలోకి దిగారు. మధ్యవర్తుల ద్వారా కాలిఫోర్నియా నుండి ఒక్కో మొక్కను అక్షరాలా 12 వేల రూపాయలు వెచ్చించి మరీ 30 మొక్కలను దిగుమతి చేసుకున్నాడు. 2020లో నాటిన ఈ మొక్కలు ఇప్పుడు బంగారు పంటను పండిస్తున్నాయి.ఆ రైతు చెప్పిన వివరాల ప్రకారం.. ఒక్కో చెట్టుకు 2024లో 30 కాయలు కాగా, 2025లో ఏకంగా 80 కాయలు కాశాయి. ఒక్కో కాయ బరువు దాదాపు 500 గ్రాములు ఉంటుందట.. ఇతర మామిడి రకాల కంటే ఇది నెల ముందుగానే పూత, కాతకు రావడం మరో విశేషం. ఇక్కడి నేల ఈ పంటకు అనుకూలంగా ఉండటంతో.. రెండేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని కడియం నర్సరీ నుండి ఒక్కో మొక్కను 3,500 రూపాయల చొప్పున మరో 120 మొక్కలను కూడా కొనుగోలు చేశారు. అదనంగా మరో ఎకరం విస్తీర్ణంలో ఈ సాగు చేపట్టగా, ప్రస్తుతం వచ్చిన పండ్లను కేవలం కుటుంబ అవసరాల కోసం మాత్రమే ఉపయోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన పంటను త్వరలోనే మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నాడు. మియాజాకీ మామిడి రకాన్ని పండిస్తోన్న కాకినాడ రైతు.. కేజీ రూ.2.7 లక్షలుజిల్లా ఉద్యాన అధికారులు ఈ అరుదైన మామిడి రకం గురించి మరిన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. ప్రతి సంవత్సరం నవంబర్ నుండి డిసెంబర్ మధ్యలో ఈ తోట పూతకు వస్తుందని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ పండ్ల ధర కిలో 2.50 లక్షల నుండి 3 లక్షల రూపాయల వరకు పలుకుతాయన్నారు. రాష్ట్రంలో బహుశా ఈ ఒక్క రైతు మాత్రమే ఈ రకం మామిడిని సాగు చేస్తున్నారని భావిస్తున్నారు. ఈ రకమైన మామిడి రసం పీల్చే పురుగులు (తామర పురుగులు, నల్లి) మరియు ఆకుమచ్చ వంటి తెగుళ్లకు త్వరగా గురవుతుంది. ఈ పండ్లకు ఇంత అధిక ధర ఉండటానికి ప్రధాన కారణం వాటి ప్రత్యేకమైన రుచి, క్రీమీ ఆకృతి.. పరిమిత ఉత్పత్తి. ఇవి ముదురు ఎరుపు లేదా ఊదా రంగులో ఉండి చాలా తియ్యగా ఉంటాయి.

# మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్






**శాంతి భద్రతల పరిరక్షణలో భాగముగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ..**

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

**మెదక్,మే 03(సూర్యరేఖ)** భారత హోంమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్)1992 సంవత్సరంలో భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు, మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ ఫోర్స్ యొక్క ముఖ్య ఉద్దేశం.మన తెలంగాణ రాష్ట్రంలో హాకింపెట్ సికింద్రాబాదు నందు 99 బెటాలియన్ కలదు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి మెదక్ జిల్లాకు రావడం జరిగింది. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం శనివారం మెదక్ డి.ఎస్పి ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ మాట్లాడుతు... ఆర్.ఏ.ఎఫ్ వారు మన జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల సమస్య, మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నరహిస్తున్నారు.ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ,మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఏఆర్ డిఎస్పి రంగానాయక్,మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు,సిబ్బంది పాల్గొన్నారు.

# 85 కిలోమీటర్లకు మెట్రో డీపీఆర్ రెడీ

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రెండో దశ 'బి' భాగంగా జేబీఎస్ నుండి మేడ్చల్ (24 కి.మీ.), జేబీఎస్ నుండి శామీర్‌పేట (21 కి.మీ.), శంషాబాద్ విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీ (40 కి.మీ.) వరకు మూడు కీలకమైన మెట్రో మార్గాల సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధమైంది. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ బోర్డు ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. ఆమోదం తర్వాత రాష్ట్ర మంత్రివర్గం చర్చించి కేంద్రానికి పంపుతుంది. జేబీఎస్ వద్ద ప్రపంచ స్థాయి మెట్రో హబ్‌ను అభివృద్ధి చేయాలని కూడా ప్రతిపాదన ఉంది.. దీని రూపకల్పన జపాన్‌లోని రవాణా వ్యవస్థను స్ఫూర్తిగా తీసుకుంటుంది.హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ తన రెండో దశ విస్తరణకు వేగంగా అడుగులు వేస్తోంది. రెండో దశ 'బి'లో భాగంగా ప్రతిపాదించిన కీలకమైన మార్గాల సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధమైంది. ఈ డీపీఆర్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ బోర్డు ఆమోదించాల్సి ఉంది. బోర్డు ఆమోదం తర్వాత.. రాష్ట్ర మంత్రివర్గం దీనిపై చర్చించి ఆమోదం తెలుపుతుంది. అనంతరం.. తుది అనుమతి కోసం డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి పంపుతారు.రెండో దశ 'బి'లో హైదరాబాద్ నగరంలోని ఉత్తర ప్రాంతాలకు మెట్రో అనుసంధానాన్ని విస్తరించేందుకు ముఖ్యమైన ప్రతిపాదనలు ఉన్నాయి. ఇందులో జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్) నుండి మేడ్చల్ వరకు 24 కిలోమీటర్ల మేర ఒక మార్గం, అలాగే జేబీఎస్ నుండి శామీర్‌పేట వరకు 21 కిలోమీటర్ల మేర మరొక మార్గం ప్రతిపాదించబడ్డాయి. వీటితో పాటు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీ వరకు దాదాపు 40 కిలోమీటర్ల పొడవైన మెట్రో మార్గం యొక్క డీపీఆర్‌ను కూడా సిద్ధం చేశారు. విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ నుండి ప్రారంభమై.. కొత్తగా ప్రతిపాదించిన మెట్రో రైలు డిపో పక్కనుంచి.. విమానాశ్రయ సరిహద్దు గోడ వెంబడి ఆకాశ మార్గంలో కొనసాగుతుంది. ఇది మాన్సాన్‌పల్లి, బహుదూర్‌గూడ, పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ఎగ్జిట్, తుక్కుగూడ ఎగ్జిట్, రావిర్యాల్ ఎగ్జిట్ వరకు సర్వీస్ రోడ్డులో వెళ్లేలా ప్రణాళిక రూపొందించారు. అక్కడి నుండి, ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి ద్వారా కొంగరకలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజగూడ , మీర్‌ఖాన్‌పేట వరకు దాదాపు 22 కిలోమీటర్ల మేర ఈ మార్గం విస్తరించనుంది.ఈ డీపీఆర్‌ను మొదట హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) బోర్డు ఆమోదించాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ బోర్డుకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో ఎండీతో పాటు పురపాలక, పట్టణాభివృద్ధి, ఆర్థిక, పరిశ్రమలు, ఐటీ శాఖల కార్యదర్శులు మరియు హెచ్ఎండీఏ కమిషనర్ డైరెక్టర్లుగా ఉంటారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు.. జేబీఎస్ వద్ద 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచ స్థాయి మెట్రో హబ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రితో పాటు జపాన్ పర్యటనకు వెళ్లిన మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, అక్కడి అనుభవాలను ఈ మెట్రో హబ్‌లో పొందుపరిచేందుకు కృషి చేస్తున్నారు. జపాన్‌లో బుల్లెట్ రైళ్లు, మెట్రో , సాధారణ రైలు సదుపాయా లు ఒకదానితో మరొకటి అనుసంధానించబడి ఉంటాయి. ప్రయాణికులు ఒక రైలు నుండి మరొక రైలుకు సులభంగా మారేలా ఈ వ్యవస్థ రూపొందించబడింది. ఇదే తరహా అనుసంధాన వ్యవస్థను జేబీఎస్ మెట్రో హబ్‌లో కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు.



**వివరాలు పంపించండి... కిషన్ వినతి**

నగరంలో మెట్రోరైలు విస్తరణ కోసం వెంటనే ప్రతిపాదనలు పంపించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశించారు. కేంద్రమంత్రి ఆధ్వర్యం లో శుక్రవారం ఎంసీహెచ్ హెచ్ఆర్డీలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. కేంద్రనిధులతో జరుగుతున్న కార్యక్రమాలపై కేంద్రమంత్రి ప్రత్యేకంగా సమీక్ష నిర్వ హించారు.మెట్రోరైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్ ను విస్తరించి..సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్‌ల కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్రప్రభుత్వానికి పంపించాలని సూచిస్తున్నట్లు తెలిపారు. మెట్రోరైలు వివరాలు అందితే కేంద్రప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు, రుణాలు లభించేలా సహకరిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ సిటీ అని.. అభివృద్ధి అంటే కేవలం హైటె క్ సిటీ కాదని.. ఓల్డ్ సిటీ, గౌలిగూడ, అం బర్‌పేట్, సనత్‌నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని అన్నారు. హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, పాతబస్తీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత, ప్రాథమిక సౌకర్యాల సమస్యలు మరింతగా తలెత్తుతున్నాయని..హైటెక్ సిటీతో పా టు ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ సంస్థలు నగర మౌలిక వసతుల కల్పనలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, నిధుల కొరత లేకుండా చూ సేందుకు చర్యలు తీసుకోవాలన్నా రు. జీహెచ్ఎంసీ ఊహించని స్థాయిలో విస్తరిస్తూ జనాభా భారీగా పెరుగుతున్న నేప థ్యంలో మౌలికవ సతులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టే పథకాలకు రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను కేటాయించకపోవడం వల్లే నిధులు ఖర్చు చేయ లేని దుస్థితి ఏర్పడుతోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. అధికారులు రాష్ట్రంలోని సమస్యలను తమ దృష్టి కి తీసుకువస్తే కేంద్రం నుంచి ఎన్ని నిధులై నా తీసుకువస్తామని తెలిపారు.

# పారిశుద్ధ కార్మికులకు ఎమ్మెల్యే బట్టలు పంపిణీ

**పెద్దపల్లి :** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు, ఈ.ఎస్.ఐ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మే డే రోజు నిర్వహించాల్సిన ఈ కార్యక్రమం, అనివార్య కారణాలవల్ల ఈ రోజు అందించి నట్లు తెలిపారు. మేడే అంటే కార్మికులు హక్కుల కోసం పోరాడి సాధించుకున్న రోజని అన్నారు. పారిశుధ్య కార్మికులు కష్టపడి పని చేస్తున్నారని, వారి పని విధానాన్ని మెరుగుపరుచు కొని, విధులు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్లాస్టిక్ కవర్లను, చెత్తను కొందరు పట్టణ ప్రజలు డ్రైనేజీలో, వ్యాపారులు రోడ్లపై వేస్తున్నారని దీనివల్ల పారిశుద్ధ్య కార్మికులకు ఇబ్బంది అవుతుందని, వారు చేసే పని మనం కూడా చేస్తే వారి కష్టం విలువ తెలుస్తుందని పేర్కొన్నారు. మన పరిసర ప్రాంతాలను మనమే పరిశుభ్ర పరుచుకుంటూ చెత్తను డబ్బాలలో వేసి, మీ వద్దకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి అందజేసి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. పెద్దపల్లి పట్టణంలో 25 కోట్ల 60 లక్షల రూపాయల అమృత్- 2 నిధులతో రెండు వాటర్ ట్యాంకులతో పాటు, పైప్ లైన్ల నిర్మాణం ద్వారా చివరి ప్రాంత ప్రజలకు ఈ నల్లా కనెక్షన్లు ఇచ్చే పనులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణంలో వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా వాటర్ మేనేజ్మెంట్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అర్హుల జాబితాలో పేరు ఉండి, ఇంటి స్థలం ఉన్న పారిశుధ్య కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విధ్యుదాఘాతంతో ఆవు మృత్యువాత..



**మందమర్రి,మే 03(సూర్యరేఖ)** విద్యుత్ షాక్ గురై ఆవు మృత్యువాత చెందిన ఘటన మందమర్రి మండలంలోని ఆదిల్ పేట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.ఆకుల శ్రీను కు చెందిన ఆవు మేత మేసుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కి గురై మృతి చెందింది.బాధిత రైతు శ్రీను తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే మేత కోసం వెళ్ళిన ఆవులు శనివారం మధ్యాహ్నం పోన్నారం గ్రామంలో విద్యుత్ వైరుకు తగిలి ఆవు అక్కడికక్కడే ప్రాణాలు వీడిందని,ఆవు విలువ సుమారు అరవై వేల వరకు ఉంటుందని తెలిపారు. ఆవులు తప్ప తనకు జీవనాధారం వేరే లేదని, కాయాకష్టంలో తోడుండే ఆవు చనిపోవడంతో రైతు కంటతడి పెట్టాడు.తనకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేయాలని బాధితుడు ఆకుల శ్రీను కోరాడు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ నియామకం..



**నిజాంపేట,మే03(సూర్యరేఖ)** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ నియమించినట్లు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లభిస్తుందన్నారు.నాపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడు పదవి కేటాయించిన మైనంపల్లి హనుమంత రావు,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,లకు వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మండల కాంగ్రెస్ నాయకులందరినీ మమేకం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

## మండల టాపర్ గా నిలిచిన అక్షర స్కూల్ విద్యార్థిని స్ఫూర్తి ..



**శివంపేట,మే03(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని గోమారం అక్షర స్కూల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని స్ఫూర్తి మండల్ టాపర్ గా (557) నిలిచింది.విద్యార్థికి తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలిపారు.ఉపాధ్యాయులు చెప్పిన మేలుకోలు తల్లిదండ్రులు ప్రోత్సహించడం వలన మండల టాపర్ గా నిలిచానని స్ఫూర్తి ఈ సందర్భంగా తెలియజేసింది.

# పేదల కడుపునింపేందుకే సన్న బియ్యం

**సన్న బియ్యంతో పేద ప్రజలు సంతోషం..**
**కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జీ కురాకుల కృష్ణ**



**మెహిదీపట్నం,మే 03 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్ పరిధిలోని ప్రాంతంలోని రేషన్ షాపులో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సర్కారు లబ్దిదారులకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యం తిరును కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ కురాకుల కృష్ణ నాయకులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా కురాకుల కృష్ణ మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం ఉగాది నాడు రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టినా,హైదరాబాద్లో ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ ఉన్న కారణంగా పంపిణీ కార్యక్రమం ఆలస్యం అయిందని తెలిపారు.పేదల సంక్షేమమే రాష్ట్ర సర్కారు ప్రాధాన్యత అని,అందుకే దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు చేపట్టిందని తెలిపారు.సన్నబియ్యం పంపిణీపై విపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థికంగా భారమవుతుందని,సన్నబియ్యం పంపిణీ చేయలేమని,దొడ్డు బియ్యం పంపిణీ చేసిందని,ఆ బియ్యం తినలేక,సన్న బియ్యం కొనలేక పేదలు ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు.పైగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మిల్లర్లు,దళారులు కుమ్మక్కు అయి దొడ్డు బియ్యం రీసైక్లింగ్ దందా చేసి కోట్లు సంపాదించుకున్నారని కురాకుల కృష్ణ ఆరోపించారు.బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు బియ్యం క్వాలిటీ బాలేదని,పసలేని ఆరోపణలు చేస్తున్నారని,ప్రజలను అడిగితే నాణ్యత తెలుస్తుందని బియ్యం తీసుకున్న ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తుందని గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే అర్హులందరికి రేషన్ కార్డులు కూడా అందజేస్తుందన్నారు.రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రజల పక్షాన కురాకుల కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సంయుక్త కార్యదర్శి నర్సింగ్ గౌడ్,జీహెచ్సీసీ కార్యదర్శి అబ్దుల్ హమ్మద్, కార్వాన్ డివిజన్ అధ్యక్షుడు రామ్ కుమార్,జియాగూడ డివిజన్ అధ్యక్షుడు ప్రేమ్ కిషోర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పరమానందం, శ్రీకాంత్, వంశీ,ఏబ్లాక్ మహిళా అధ్యక్షురాలు వనజ, బీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు షేక్ షెకిల్లా,దుర్గ, శారద గిరిజా,తధితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నల్లచెరువు అభివృద్ధికి భారీగా నిధులు





**రూ. 27 కోట్లతో అభివృద్ధి సుందరీకరణ పనులు..**
**పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,**

**ఉప్పల్,మే 03 (సూర్యరేఖ)** ఉప్పల్లోని నల్లచెరువు అభివృద్ధికి భారీగా నిధులు మంజూరైనట్టుగా కార్పొరేటర్ మందుములరజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,లు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో చెరువు అభివృద్ధికి,సుందరీకరణ పనులకు రూ.27 కోట్ల నిధులు మంజూరు చేసినట్టుగా చెప్పారు. శనివారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారులతో కలిసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఉప్పల్ లోని నల్ల చెరువు ఒకవైపు కబ్జాలతోనూ మరోవైపు కలుషిత జలాలతో ప్రమాదకర పరిస్థితిల్లో ఉంది.దీనిని గ్రహించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో పాటు చెరువు అభివృద్ధి సుందరీకరణకు కావాల్సిన రూ. 27 కోట్ల నిధులను మంజూరు చేయించారు. మొదటి విడతలో చెరువులో అభివృద్ధి పనులను చేపట్టనున్నారని రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు.ఇందుకు రూ.9.9 కోట్ల నిధులు మంజూరయ్యాయి.ఈ నిధులతో చెరువులోకి మంచినీరు వచ్చే విధంగా చూడటం, చెరువులో ఉన్న పూడికను తొలగించడం,చెరువు యొక్క ఎఫ్ టిఎల్ పరిరక్షించడం,తూమును నిర్మించడం తదితర పనులను చేపట్టనున్నట్టుగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో హైడ్రా డీ.ఈ. నాగరాజు ఏ.ఈ.ఈ.సత్యబాబు, తహశీల్దార్ సత్యబాబు యూనిస్,కాంగ్రెస్ నాయకులు బాకారం లక్ష్మణ్ లింగంపల్లి రామకృష్ణ తుమ్మలదేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,భాస్కర్, అలుగుల అనిల్ కుమార్ బొమ్మాజీ రత్నం, విజయలక్ష్మి,మోహన్ నాయక్ నాగు నాయక్, నాగూర్ భాష విజయ్,టైలర్ సత్తి సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి,వెంకట్ రెడ్డి రసూల్ ఉషాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు.. వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలి

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన బిజెపి నేతలు**



**ఉప్పల్,మే 03 (సూర్యరేఖ)** ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేయాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని శనివారం బిజెపి సీనియర్ నాయకులు శామీర్ పేట్ ధర్మారెడ్డి,డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణిందర్, బిజెపి సీనియర్ నాయకులు తీగ విఠల్ రావు ముదిరాజ్ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ...ఉప్పల్ ఎలిమిటెడ్ కారిడార్ పనులు వేగవంతం అయ్యేలా సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు ఆయన వారికి వివరించారు. త్వరితగతిన పూర్తి అయ్యేలా అవసరమైన చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు.సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,ఆడెపు రమేష్,ఉప్పల్ స్థానికులు నరసింహారావు, వెంకటయ్య గౌడ్,నర్సిరెడ్డి,శివయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనపై నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..

**ప్రజాప్రయోజనాలకే కులగణన..**
**మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్**
**రాష్ట్ర అధ్యక్షులు కేయం గురుచరణ్..**



**మెహిదీపట్నం,మే 03(సూర్యరేఖ)** దేశ వ్యాప్తంగా చేపట్టనున్న జన గణనగలల కుల గణన కూడా జరపాలని కేంద్ర ప్రభుంర నిర్ణయించడం పట్ల మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు కేయం గురుచరణ్ హర్షం వ్యక్తం చేశారు.ఆలస్యంగానైనా చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి,కేంద్ర క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో కులగనన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ నిర్ణయానికి,ప్రధాని నరేంద్ర మోడీకి కే.ఎం.గురు చరణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్, బీసీ దళ్,ఎంబీసీ దళ్ అధ్వరంలో త్వరలో ఢిల్లీ వెళ్లి ప్రధన మంత్రిని కలసి కృతజ్ఞతలు తెలియజేస్తామని వెల్లడించారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష పదవికి నామినేషన్..



**రామాయంపేట,మే 02 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషన్ పత్రాలను కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు మెట్టు సాయికుమార్,వరప్రసాద్,లకు మాజీ కౌన్సిలర్ దేమె యాదగిరి సమర్పించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,లు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ ప్రతిష్టతకు కృషి చేస్తామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనన సన్న బియ్యం పథకాలు దేశానికే రోల్ మోడల్ గా ఉన్నాయని అన్నారు.

## సాయిరాంనగర్ కాలనీలో రూ. 64 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



**ఉప్పల్,మే 03 (సూర్యరేఖ)** చిలుకా నగర్ డివిజన్ సాయిరాంనగర్ కాలనీలో రూ.64 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శనివారం జిహెచ్ఎంసి అధికారులతో కలసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్లో అన్ని కాలనీలు ,బస్తీలకు నూతన రోడ్లు నిర్మిస్తున్నామని అన్నారు.సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణంలో పాటించాలని,లేదంటే కఠిన చర్యలు ఉంటాయని కాంట్రాక్టర్ ను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీ.ఈ. వెన్నెల గౌడ్, ఏ.ఈ.రాధిక బిఆర్ఎస్ నాయకులు కొకొండ జగన్ ముదిరాజ్,ఏదుల కొండల రెడ్డి, కొల్లూరి శ్యామ్, కాలనీవాసులు సుబ్బారావు,డాక్టర్ సురేష్ వర్మ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## జనగణనతో పాటు కులగణన చరిత్రాత్మకం..

### ప్రదానికి కృతజ్ఞతలు..

### భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప



**పరిగి,మే03 (సూర్యరేఖ)**దేశ వ్యాప్తంగా జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలని ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ విన్న ఈశ్వరప్ప అన్నారు.మోదీ తీసుకున్న నిర్ణయం యావత్ దేశ ప్రజలందరు హర్షించదగ్గ విషయం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కులగణనను శాస్త్రీయంగా చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం పట్ల దేశ ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని,ఈ కులగనన బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.గతంలో పరిపాలించిన పాలకులు అధికారంలో ఉన్న 60 సంవత్సరాల్లో ఒక్కసారి కూడా కులగణన చేపట్టకపోవడం శోచనీయమన్నారు.దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా చేపట్టాలన్నది చారిత్రాత్మక నిర్ణయంఅని అన్నారు.ఏప్రిల్ 30వ తేదీ చరిత్ర పుటల్లో లిఖించదగిన రోజుగా నిలవబోతోందని,ఇట్టి సాహసోపేతమైన నిర్ణయంను దేశప్రజలు అందరూ ముక్తంఠంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కూలగణన ద్వారా రాజకీయ సామాజిక విద్య ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయి అన్నారు.భారత దేశ ప్రజల అభివృద్ధి కొరకు, సబ్బండ వర్గాల కోసం అహర్నిశలు శ్రమిస్తూ, సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటు మన భారత దేశంను ప్రపంచంలోనే విశ్వ గురువుగా తీర్చిదిద్దుతూ ఆర్థికంగా అభివృద్ధి పరుస్తున్న నాయకుడు మన భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నమని చెప్పుకొచ్చారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ పదేండ్ల పాలనలో అన్నింటా అగ్రగామి..

ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అధోగతి పాలైంది..

గున్నాల రంగారెడ్డి.



**మెహిదీపట్నం,మే03(సూర్యరేఖ)** కేసీఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణ అన్నింటా అగ్రగామిగా వెలుగొందిందని కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ సినీయర్ నాయకులు గున్నాల రంగారెడ్డి పేర్కొన్నారు.నాడు అన్నింటా అగ్రగామిగా ఉన్న రాష్ట్రం ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అధోగతి పాలైందని విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అన్నింటా వెనుకబడిందని మేడే వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలిసి అలవికాని హామీలు ఎందుకిచ్చారని నిలదీశారు.ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ సర్కారుపై ఉన్నదని స్పష్టంచేశారు.లేదంటే ప్రజలు తగిన సమయంలో బుద్ధిచెబుతారని హెచ్చరించారు.

# చిలుకానగర్ డివిజన్లో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పర్యటన





**ఉప్పల్,మే 03 (సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ లో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ శనివారం ఉదయం ఉప్పల్ సర్కిల్ అధికారులతో కలిసి మండే మార్కెట్ నుండి స్వామి వివేకానంద విగ్రహం వరకు పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు.కావేరి నగర్వద్ద కొనసాగుతున్న స్ట్రామ్ వాటర్ పనులు అసంపూర్తిగా ఉందని కాంట్రాక్టర్ బిల్లు ఇవ్వొద్దని అధికారులకు సూచించారు. నిర్మా ణం కొనసాగుతున్న ప్రాంతాల్లో నిర్మాణదారులు రోడ్లపై వేస్తున్న మెటీరియల్ రోడ్డుపై వేసి వదిలేసిన వారికి ఫైన్ వేయలేదని ప్రశ్నించారు. పారిశుద్ధ్య కార్మికులతో జోనల్ కమిషనర్ మాట్లాడి విధులు సక్రమంగా జరుగుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఉప్పల్ చిల్కానగర్ ప్రధాన రహదారిని ఆక్రమించుకున్న ఫుట్ పాత్ కబ్జాలను తొలగించేందుకు ఉప్పల్ ట్రాఫిక్ అధికా రులతో కలిసి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు,ఏఎమ్ హెచ్ఓ రంజిత్,టౌన్ ప్లానింగ్ ఏసిపి విజయశ్రీ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన..





**ఉప్పల్,మే 03 (సూర్యరేఖ)**ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అర్చన గుట్టి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.గణేశా పంచరత్న, సరోజ దళ నేత్రి,మాధవ మాధవ,భో శంభో,ఒకపరి కొకపరి పద్మావతి పరిణయం నృత్య రూపకం అంశాలను సహస్ర కీర్తన హంసిని సింధూర,శ్రీహిత, సుదీక్ష హర్షిని తనిష్క రుహానిక,తాన్విశ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.వెంకట్ రెడ్డి చైర్మన్ జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్,ఊర్వశి అంబటి కూచిపూడి కళాకారిణి ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలకు అవగాహన కార్యక్రమం



**రామాయంపేట,మే03 (సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు విశ్వవిద్యాలయంలోని పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో వ్యవసాయ శాఖ సంయుక్త సహకారంతో ఈ నెల 5వ తేదీ నుండి జూన్ నెల 13వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ఆరు రైతు వేదికల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ వానాకాలం ప్రారంభంలోనే రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలోని రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలను అవగాహన పరచడంతో పాటు అధిక దిగుబడులను ఇచ్చేటువంటి నూతన వంగడాలు రకాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ముఖ్యంగా యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి,విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగంపై అవగాహన కల్పించడం జరుగుతుంది.పంటల మార్పిడి,చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించడంలో భాగంగా ఈ నెల 5వ తేదీన రైతు వేదిక రాయలాపూర్ గ్రామం రామాయంపేట మండలం నందు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి రామయంపేట పరిధిలోగల రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని వ్యవసాయ సాంకేతిక అంశాలపై విస్తృత అవగాహన పెంచుకోవాలని రైతులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శోభారాణి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం రాయలాపూర్ రైతు వేదికకు విచ్చేసి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్స్ ప్రారంభం..




**ఉప్పల్,మే 03 (సూర్యరేఖ)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ 2025 ద్వారా అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి.ఇంటర్మీడియట్ లో పాసైన విద్యార్థులు లో మే 03 నుండి మే 21 తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్ కుమార్ తెలిపారు. బిఏ,బికాం బిఎస్సీ ఎంపిసి,ఎపిసిఎస్,బిజెడ్సి మొదలైన కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు ఉప్పల్ కూరగాయల మార్కెట్ వద్ద గల కళాశాల కార్యాలయంలో సంప్రదించగలరని దోస్త్ / అడ్మిషన్ల సమన్వయ కర్త జె.విశ్వనాథ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాల సిబ్బందిని 8985927019 ద్వారా సంప్రదించవచ్చని తెలియజేశారు.

సూర్య
ఆదివారం 4 మే 2025

# ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బిజెపి శ్రేణుల ర్యాలీ





**మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ 600 కోట్లు కేటాయించా**

**ఉప్పల్,మే03 (సూర్యరేఖ)** ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శనివారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ... హైదరాబాద్ నుంచి యాదాద్రి,వరంగల్ మార్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉప్పల్ సమీపంలో ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ (ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్) నిర్మాణాన్ని ప్రారంభించింది.ప్రాజెక్టు పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం సహాయనిరాకరణ కారణంగా తీవ్ర జాప్యం ఏర్పడిందని ఆరోపించారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం నితిన్ గడ్కరీ స్వయంగా మంజూరు చేసి గడ్కరీ స్వయంగా వచ్చి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఉప్పల్ అభివృద్ధికి రూ. 600 కోట్లు కేటాయించారని వెల్లడించారు. కేంద్రం రూ. 600 కోట్లు ఇవ్వగా,జీహెచ్ఎంసీకి అవసరమైన స్ట్రీట్ లైట్స్, వాటర్ లైన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరేళ్లు ఆలస్యం చేసిందని,ఇది రాష్ట్ర ప్రభుత్వ సహాయనిరాకరణకు ఉదాహరణ అని పేర్కొన్నారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం అనుమతులు ఇచ్చే సమయంలో భూసేకరణను 6 నెలల లోపు పూర్తి చేయాలని షరతుతో శంకుస్థాపన జరిగిందని,కానీ అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పలు రంగాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కరెంట్ స్తంభాలు తొలగించడంలో జాప్యం, సీవరేజ్ లైన్లు తొలగించడంలో అలసత్వం వాటర్ పైపులైన్ల విషయంలో నిర్లక్ష్యం నష్టపరిహారం చెల్లింపులో జాప్యం వల్ల కారిడార్ పనులు ముందుకు సాగ లేదని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు జీహెచ్ఎంసీ ఈ పనులకు సహకరించలేదు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మొద్దునిద్ర వహిస్తూ ఉప్పల్ జంక్షన్ అభివృద్ధిలో జాప్యం చేస్తోందన్నారు. గతంలో మంత్రి కేటీఆర్‌ను నిలదీసిన తర్వాతే ఉప్పల్‌లో కొన్ని స్తంభాలు,ఇతర కట్టడాలు తొలగించబడ్డాయి.మే 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హైదరాబాద్ వస్తున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఒత్తిడి తెచ్చి,ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చి, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను వెంటనే పూర్తిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్రావు,నాయకులు గొరిగే కృష్ణ,రావుల బాలకృష్ణ గౌడ్,శ్రీనివాసశర్మ దేవసాని బాలచందర్ బొంగు రమేష్ గౌడ్,రెడ్డి గారి దేవేందర్ రెడ్డి,కొల్లు బాల్ రాజ్, ఏసూరి యాదగిరి పోతగోని గోపాల్ గౌడ్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు సంతోష్ గుప్తా, శాంతి కిరణ్ సంధ్యారెడ్డి,బోరంపేట మురళి వర్కల రాజేందర్ గౌడ్,ఉప్పు శంకర్ రాము యాదవ్,సంఘీ స్వామి యాదవ్,బోడ విద్యాసాగర్ చంద్రయ్య,జ్యోతి మేనక తదితరులు పాల్గొన్నారు.

## పరిగి నియోజకవర్గ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయ మిత్రులకు సన్మాన కార్యక్రమం



**పరిగి,మే 03 (సూర్యరేఖ)** అంతర్జాతీయ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో శనివారం పరిగి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ పాత్రికేయ మిత్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా పరిగి విలేకరులకు సన్మాన పూర్తయిన అనంతరం చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ...ఈ ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ అనే కరెక్రమం 1993లో ఐక్యరాజ్యసమితిలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు.పరిగి ప్రాంత పాత్రికేయ సోదరులకు నా చేతుల మీదగా సన్మానం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ప్రభుత్వ వైఫల్యాలను సమాజంలో నివసించే సంఘవిద్రోహ శక్తులు చేసే అక్రమాలను ఎప్పటికప్పుడు పసిగడుతూ ప్రజల హక్కుల కోసం రాజ్యాంగ పరిరక్షణకై వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు కనువిప్పు కల్పిస్తున్న సోదర జర్నలిస్టులకు సన్మానం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు ఎంతోమంది పత్రిక విలేకరులు ఎన్నో రకాల కష్టాలను అధిగమిస్తూ ఇష్టపూర్వకంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం పరితపిస్తున్న పరిగి పాత్రికేయ మిత్రులకు అంతర్జాతీయ పత్రిక స్వేచ్ఛ దినోత్సవంలో సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఓబిసిమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నె ఈశ్వరప్ప,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానందరెడ్డి, సీనియర్ నాయకులు రవి గైడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా,పరిగి పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి..

**ఉద్యమకారుల ఫోరం పట్టణ కన్వీనర్ విజయ్ కుమార్**



**మందమర్రి,మే 03 (సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ బస్టాండ్ సమీపంలోని తారక్ హోటల్ లో ఆదివారం జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి పట్టణంలోని మలిదశ తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల ఫోరం పట్టణ కన్వీనర్ కొలుగూరి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం నిర్వహించిన సమావేశంలో కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు మండలం,జిల్లా కేంద్రాలలో 300 గజాల ఇంటి స్థలం కేటాయించాలని,10 లక్షల మాఫీ లోన్ ఇంటి నిర్మాణానికి కేటాయించాలని,ఉద్యమకారుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల పథకం కింద 25 వేల పెన్షన్ మంజూరు చేయాలని,జైలుకు పోవడం అనే నిబంధనతో కాకుండా తెలంగాణ ఉద్యమ కారులందరికి సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.పథకాల అమలుకు ప్రత్యేక రిజర్వేషన్ ప్రకటించాలని,రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందజేయాలని ఉద్యోగాలకు వయసు సరిపోని ఉద్యమకారుల కుటుంబాల పిల్లలకు అవకాశాలు కల్పించాలని,ఉచిత విద్య,వైద్యం అందించాలన్నారు.స్వాతంత్ర సమరయోధులకు కల్పిస్తున్న సౌకర్యాలను తెలంగాణ ఉద్యమకారులకు వర్తింప చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులందరూ రౌండ్ టేబుల్ సమావేశానికి తరలి రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమ కారులు దాసరి రాజనర్సు,రిపోర్టర్ కలీం మొయినొద్దీన్,తోగరి వెంకటస్వామి,జమాల్పురి నర్సొజీ,కంబాల రాజనర్సు,మాయా శ్రీనివాస్,పెనుకొండ సమ్మయ్య, కాసిపెట స్వామి,మడిపల్లి వెంకటేశ్వర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### వైష్ణవి గ్రాండ్ ఫుడ్ కోర్టును ప్రారంభించిన కాంగ్రెస్ నేత తవిడబోయిన గిరిబాబు





**ఉప్పల్,మే03(సూర్యరేఖ)** ఉప్పల్ మెయిన్ రోడ్ లో నూతనంగా నెలకొల్పిన "వైష్ణవి గ్రాండ్" ఫుడ్ కోర్ట్ ను తవిడబోయిన గిరిబాబు రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ... వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని,వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బజాజ్ జగన్నాథ్ గౌడ్,టి.ప్రవీణ్ మైస నవీన్,బజార్ పద్మారావుగౌడ్,షామీర్పేట్ హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

### కారు ఢీకొని డ్రైవర్ మృతి..



**చేగుంట,మే03(సూర్యరేఖ)** రోడ్డు దాటుతుండగా కారు అతివేగంగా ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట 44వ జాతీయ రహదారి వద్ద చోటుచేసుకుంది. చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 1న చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట 44వ జాతీయ రహదారి షేర్ పంజాబీ దాబా వద్ద లారీ ఆపి లారీ డ్రైవర్ రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్ జిల్లా కిక్రి తాలూకా కౌడ గ్రామానికి ప్రహల్లాద బగ్రీయ (39) రోడ్డు దాటుతుండగా హైదరాబాదు నుండి నిజామాబాద్ వైపు వెళ్తున్న కారు డ్రైవర్ అతివేగంగా ఢీకొనడంతో ప్రహల్లాద బగ్రీయ తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

# ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం





**నిజాంపేట,మే03(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శనివారం ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి పెద్దమ్మ తల్లి ఆలయ ఆరవ వార్షికోత్సవంలో భాగంగా మూడవరోజు ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజ్ కులస్తులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పెద్దమ్మ తల్లి ఆరవ వార్షికోత్సవంలో భాగంగా మూడు రోజులపాటు అమ్మవారికి అభిషేకం,హోమం కార్యక్రమాలు నిర్వహించి పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించామన్నారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు మాజీ ఎంపీటీసీ చింతల స్వామి,ఉప సర్పంచ్ రంగ నర్సింలు,రాధా కిషన్,మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవ వేడుకలు





**నిజాంపేట,మే03(సూర్యరేఖ)** మండల పరిధిలోని జడ్ చెరువు తండా గ్రామంలో జగదాంబ సేవలాల్ మహారాజ్ ఆలయ 7వ వార్షికోత్సవంలో భాగంగా గిరిజన లంబాడి సోదరుల ఆధ్వర్యంలో ఆలయంలో అభిషేక కార్యక్రమాలు చేపట్టి భోగి బండార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ నిర్వాహకులు వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి మాట్లాడుతూ...లోక కళ్యాణార్థం భవాని సేవాలాల్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవ వేడుకలను తండావాసులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారన్నారు. ఆ జగదాంబ సేవాలాల్ కృపతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి బాల్య మహారాజ్,మంగ్య మహారాజ్, తండావాసులు రాజునాయక్,మంగ్య నాయక్ మైను రాజేష్ సంగ్య రవి సోమ్లా లోక్య మంగిత్య తార సింగ్ మహారాజు,మహేష్ నాయక్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నా జీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల (కాళేశ్వరం)

## నా చివరి శ్వాస వరకు పోరాటం చేసైన దాన్ని పూర్తి చేస్తా

## షబ్బీర్ ఆలీ



**కామారెడ్డి,మే03(సూర్య రేఖ)**కామారెడ్డి రైతులకు శాశ్వత సాగు నీటి పరిష్కారం చూపిస్తానని షబ్బీర్ అలీ అన్నారు.కామారెడ్డి రైతుల కళ్ళల్లో ఆనందం చూసిన తర్వాతే నేను కన్నుమూస్తానన్నారు.రూ.23 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,వెంటనే నిధులు మంజూరు చేసిన ఫైనాన్స్ మినిస్టర్ బట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్లను కాళేశ్వరంగా మార్చి దాన్ని పూర్తిగానే రద్దు చేయాలని కుట్ర పన్నిందన్నారు. (ప్రాణహిత చేవెళ్ల,కాళేశ్వరం) పనులు భూ సేకరణ,ఇతరత్రా ఇబ్బందులను త్వరగా సమీక్షించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులైన అధికారులైన ఇప్పుడు మీరే గ్రామాల్లో ఎలాంటి సమస్యలైనా పై అధికారుల ను సమన్వయం చేసుకుంటూ ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. విధుల్లో అలసత్వం వహించి ప్రజలకు అందుబాటులో ఉండకుండా అసౌకర్యం కల్పిస్తే వారిపై చర్యలు ఉంటాయన్నారు. ఈ వారంలో మొదలవుతాయని చెప్పారు,స్లమ్ ఏరియాలలో ఎక్కువ కలెక్షన్లు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నానన్నారు.మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ. వేసవి కాలం పట్టణంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీ కలిసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి,మే 03 (సూర్యరేఖ)** వికారాబాద్ జిల్లా పరిగి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కె.రామకృష్ణారావు (ఐ.ఏ.ఎస్)ని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ..నేడూ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావుని కలిసి శుభాకాంక్షలు తెలిపామని, పరిగి నియోజకవర్గ అభివృద్ధి కొరకై వారితో చర్చించామని వారు కూడా సానుకూలంగా స్పందించారనీ తెలియచేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,మే03(సూర్యరేఖ)** మండల పరిధిలోని చౌకత్ పల్లి వడ్డెర కాలనీకి చెందిన మామిడాల ఎల్లవ్వ (126) ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.అలాగే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రాజు నాయక్,సూరమల్లేశం,లు 50 కిలోల బియ్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ సంగు స్వామి భాస్కర్,లింగం,తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను పరిశీలించిన చేగుంట తాహసిల్దార్ శ్రీకాంత్



**చేగుంట,మే03(సూర్యరేఖ)** కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని చేగుంట తాహసిల్దార్ శ్రీకాంత్ ఆదేశించారు.శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చేగుంట మండలం వడియారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ధాన్యం సేకరణ,ట్యాబ్ ఎంట్రీలు,కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం వివరాలను నిర్వాహకుల నుండి అడిగి తెలుసుకున్నారు.ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరించిన వెంటనే వాటి వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేయాలని,నాణ్యతా ప్రమాణాలు మేరకు ధాన్యం తీసుకువచ్చిన రైతుల నుంచి నిబంధనల ప్రకారం తూకం వేయాలని, ధాన్యం డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో పడేలా చూడాలని పేర్కొన్నారు.

## సిటిజన్ కానిస్టేబుల్స్

**హైదరాబాద్ :** రాంగ్‌రూట్‌లో వెళ్తే ట్రాఫిక్ పోలీస్ ఫోటో కొట్టి ఫైన్ వేయడం మనకు తెలిసిన విషయమే. అయితే ఎక్కడైనా ట్రాఫిక్ పోలీస్ లేడని తెలిస్తే మాత్రం వాహనదారులు మొత్తం ఇష్టం వచ్చినట్లు వెళ్తూ ఉంటారు. రాంగ్ రూట్‌లో వెళ్లి ప్రమాదాలకు కారణమైన వారిని మనం నిత్యం చూస్తూనే ఉంటాం. అందుకే ఇప్పుడు ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్ తీసుకువచ్చారు. రాంగ్ రూట్‌లో వెళ్తున్న వాహనదారులను ఎవరైనా ఫోటో తీసి పంపిస్తే.. అలాంటి వారికి జరిమానాలు వేసే నిర్ణయం తాజాగా అమల్లోకి వచ్చింది.హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ వాహనాలు పెరిగిపోతూనే ఉన్నాయి. అదే సమయంలో ట్రాఫిక్ కూడా నిత్యం పెరుగుతూనే ఉంది. ఇక ట్రాఫిక్ ఉల్లంఘించి వెళ్లే వాహనదారుల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. దీంతో ఎక్కడికక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి.మరోవైపు.. అందులో రాంగ్ రూట్ కారణంగా జరిగే ప్రమాదాలు, మరణాల సంఖ్య ఎక్కువగా ఉండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. రాంగ్ రూట్‌లో వెళ్లే వాహనదారుల భరతం పట్టేందుకు సిద్ధం అయ్యారు.

# ఈనెల 5వ తేదీనుంచి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**



**రాజేంద్రనగర్,మే03(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాలలో శని వారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వ హించారు.దీనిలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం గురించి వివరించారు. దీన్ని ఒక సామాజిక ఉద్యమంగా చేపట్టానున్నామ న్నారు. రైతులు,రైతు కూలీలు, ఉపాధ్యాయులు, అభ్యుదయ రైతులు,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఇప్పటికే వ్యవసాయ విద్యా ప్రవేశాల్లో రైతు బిడ్డలకు 40 శాతం ప్రత్యేక కోటా ఉందని,ఈ కోటా నుంచి ఈ ఏడాది నుంచి రైతు కూలీల పిల్లలకు 15 శాతం కోటా సీట్లు ఇస్తామని జానయ్య వివరించారు. భవిష్యత్ తరాలకు ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తమ ప్రాంతాల్లో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కోరారు. వ్యవసాయ శాఖ ఈ కార్యక్రమంలో పూర్తిస్థాయిలో భాగస్వామ్యం అవుతుందని వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమ వివరాలను వర్సిటీ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్,ఈ కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్ చల్లా వేణుగోపాల్ రెడ్డి వివరించారు. ఉపకులపతి అల్దాస్ జానయ్య మీడియా సమావేశపు సారాంశం ఈ క్రింది విధంగా ఉంది. తెలంగాణ రైతాంగానికి ప్రధానమైన సాగు సంబంధిత అంశాలపై అవగా హన కల్పించడానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలం గాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నడుం బిగించింది.దీనిలో భాగంగా "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే వినూత్న కార్యక్రమాన్ని మే 5వ తేదీ (సోమవారం) నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనుంది.జూన్ 13వ తేదీ వరకు రాష్ట్రంలోని సుమారు 1200 రెవిన్యూ గ్రామాల్లో 200 శాస్త్రవేత్తల బృందాలు పర్యటించనున్నాయి. దక్షిణ వ్యవసాయ మండలం లో సుమారు 100 శాస్త్రవేత్తల బృందాలు, ఉత్తర మధ్య తెలంగాణ మండలాల్లో సుమారు 50 చొప్పున శాస్త్రవేత్తల బృందాలు క్షేత్రస్థాయిలో పర్య టించనున్నాయి.పని దినాల్లో ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ ముందే ఎంపిక చేసుకున్న గ్రామంలోని రైతు వేదిక లేదా మరో ఇతర ప్రదేశంలో శాస్త్రవేత్తల బృందం రైతాంగం తో సమావేశం అవుతుంది. ప్రతి బృందంలో ఇద్దరు శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ విద్యార్థులు,ఇతర స్థానిక ప్రభుత్వ శాఖల సిబ్బంది,అభ్యుదయ రైతులు పాల్గొంటారు. అదేవిధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల ని కూడా ఈ కార్యక్ర మంలో భాగస్వాముల్ని చేస్తారు. యూరియా వాడకం తగ్గించడం అవసర మైన మేరకే రసాయ నాలని వినియోగించి నేలసారాన్ని పరిరక్షించడం సాగు నీటి సమర్థ వినియోగం పంటల మార్పి డి,చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణ తదితర ముఖ్యమైన అంశాల్లో శాస్త్రవేత్తల బృందం రైతాంగానికి అవగా హన కల్పించనుంది. ఈ కార్యక్రమ నిర్వహణలో వ్యవసాయ విశ్వవిద్యాల యం పరిధిలోని అన్ని వ్యవసాయ కళాశాలలు పాలిటెక్నిక్ లు,వ్యవసాయ పరిశోధన సంస్థలు, కృషి విజ్ఞాన కేంద్రాలు ఏరువాక కేంద్రాలు పూర్తి భాగస్వాములవుతాయి. విశ్వవిద్యాలయ ఉన్నతాధి కారులు,సహ పరిశోధ నా సంచాలకులు, కళాశాలల డీన్లు ఈ కార్యక్ర మాన్ని నిరంతరం పర్యవేక్షిస్తారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలు విద్యార్థులకి క్షేత్రస్థాయిలో అన్నదాతలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కలుగుతుంది. అదేవిధంగా అటు రైతాంగానికి అనేక ప్రధాన సాగు అంశాలపై శాస్త్రవేత్తల ద్వారా సాగు మెళకువలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంలపై అవగాహన పెంచుకోవడానికి వీలు అవుతుంది. అందరమూ సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.

# రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలి






**రోడ్డు భద్రతా అవగాహన సదస్సులో సీఐ శశిధర్ రెడ్డి**

**మందమర్రి,మే03(సూర్య రేఖ)** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి సూచించారు.యాపల్ ఏరియాలో ఇటీవల తరచుగా ప్రమాదాలు చోటుచేసుకున్న నేపథ్యంలో శనివారం యాపల్ ఏరియా ప్రాంత వాసులకు బీఆర్ఎస్ నాయకులు అబ్బాస్ అధ్యక్షతన నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ సిఐ శశిధర్ రెడ్డి,ఎస్సై ఎస్ రాజశేఖర్ లు పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. రోడ్డు దాటే సమయంలో ఏమైనా వాహనాలు వస్తున్నాయా లేదా అని ఇరువైపులా చూసి రోడ్డు దాటాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ట్రాపిక్ నిబంధనలు పాటించాలని,నిబంధనలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు తప్పవని హెచ్చరించారు.సురక్షిత డ్రైవింగ్ చేయాలని చరవాణిలో మాట్లాడుతూ. వాహనం నడుపరాదని సూచించారు.రోడ్డు అవతలి వైపుకు దాటేందుకు జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి(363) అధికారులు,యాపల్ ఏరియా ప్రాంత వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు దర్శనాల ఇంద్రసేనకు అండగా నిలిచిన

**రాజేంద్రనగర్ జర్నలిస్టు సంఘం అధ్యక్షులు మేకల దామోదర్ రెడ్డి**



**రాజేంద్రనగర్,మే03(సూర్యరేఖ)** సీనియర్ పాత్రికేయులు దర్శనాల ఇంద్రసేన ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం మంజూరు అయ్యింది.దీంతో రాజేంద్రనగర్ మండల జర్నలిస్టు సంఘం అధ్యక్షులు మేకల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.25 వేలు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు.కేశంపేట్ మండలం పుట్టగొనిగూడలోకు మంజురైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం తన వంతు సహాయంగా ఆధ్వర్యంలో రూ.25 వేలు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందించారు.ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా ఇంటి పునాదుల కోసం మేకల దామోదర్ రెడ్డి తనవంతుగా రూ.25 వేలు అందజేశారు.మేకల దామోదర్ రెడ్డి కుమారుడు డాక్టర్ మేకల సాయిచరణ్ రెడ్డి (ఎండీ పలిమినరీ మెడిసిన్) మొదటి జీతం రావడంతో అందులో నుంచి తనవంతుగా రూ.25 వేలు తన తండ్రి దామోదర్ రెడ్డి సూచన మేరకు ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చారు.భవిష్యత్తులో ఇంద్రసేనకు ఆర్థికంగా అండగా ఉంటామని జర్నలిస్టు మిత్రులు ఇంద్రసేనకు హామీ ఇచ్చారు.ఇల్లు పూర్తిఅయ్యే వరకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అవసరం అయితే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి త్వరగా ఇందిరమ్మ పథకం కింద ఇల్లు పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు అప్పారెడ్డిగూడెం భీమయ్య,మెక్కొండ ప్రేమ్ రాజ్,బుడిగెల బాబురావు,వర్కాల చందు,గద్దె యాదగిరి,కోరని మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం..

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేత నెమలి అనిల్ కుమార్**



**ఉప్పల్,మే03(సూర్యరేఖ)** ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మల్లాపూర్ డివిజన్ ఎస్వి నగర్ స్ట్రీట్ నెంబర్ -1 లో నివాసం ఉండే కోటేశ్వరరావు అలియాస్ కొటేశ్ ఇంట్లోని ఎలక్ట్రికల్ పరికరాలు ఫర్నిచర్ వస్తువులు దగ్ధమయ్యాయి.తెలుసుకున్న మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నెమలి అనిల్ కుమార్ ఘటన స్థలానికి చేరుకుని కొటేశ్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.షార్ట్ సర్క్యూట్తో ఇల్లు పూర్తి గా దగ్ధమైంది.నిరాశ్రయులయన కొటేశ్ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా చూస్తానని అనిల్ కుమార్ హామీ ఇచ్చారు.

## ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత



**శివంపేట,మే03(సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని పాంబండ గ్రామానికి చెందిన శ్రీ పెద్దగోళ్ళ మల్లేష్- పెద్దగోళ్ల శేఖమ్మ కూతురు అఖిల వివాహానికి శివంపేట ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త సొంత నిధుల నుండి పుస్తె మెట్టెలు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప్ప సర్పంచ్ చింతకడి భూమయ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రేసిడెంట్ తాటికొండ రాజశేఖర్ గౌడ్,రైతు సంఘాల అధ్యక్షుడు అక్కమొల్ల మైసయ్య యాదవ్,తాటికొండ రాజశేఖర్ గౌడ్,గుమ్ముల భాస్కర్,తాటికొండ రమేష్ గౌడ్,దుబ్బ రాజు,తాటికొండ వెంకటేష్ గౌడ్,చాకలి మల్లయ్య,పెద్దోళ్ళ శివులు,కాలకంటి యాదగిరి,నగనోళ్ళ ఆంజనేయులు,మనుక క్రిష్ణ,వడ్ల భాస్కర్,ఎండీ బాబు మియా తదితరులు పాల్గొన్నారు.

## మే 3 న ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం




**టేక్మాల్,మే03(సూర్య రేఖ)** ప్రాథమిక హక్కుల్లో ఒకటైన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా మే 3 న ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని నిర్వహిస్తారు.నిష్పక్షపాతంగా వార్తలు అందించే జర్నలిస్టులను గౌరవించడంతోపాటు పత్రికా స్వేచ్ఛ ప్రాముఖ్యాన్ని ప్రజలకు తెలియజేయడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం.మీడియాను ప్రభుత్వం,ప్రజల మధ్య వారధిగా పేర్కొంటారు.కచ్చితమైన సమాచారాన్ని నిర్భయంగా అందించడం దీని విధి.ఈ కారణంగానే ప్రభుత్వాలు,సంస్థలు,వివిధ వ్యక్తులు మీడియాపై ఆంక్షలు విధించి..పత్రికా స్వేచ్ఛకు ఆటంకం కలిగిస్తున్నారు.పత్రికా సంస్థలు,విలేకరులపై భౌతికదాడులకు సైతం పాల్పడుతున్నారు.ప్రపంచ దేశాల్లో జర్నలిస్టులు,మీడియాకు ఉన్న భావ ప్రకటన స్వేచ్ఛ ఆధారంగా ఫ్రాన్స్ కేంద్రంగా పనిచేసే రిపోర్టర్స్ విథౌట్ బోర్డర్స్ (ఆర్ఎస్ఎఫ్) అనే సంస్థ ఏటా వరల్డ్ ప్రెస్ ఫ్రీడం ఇండెక్స్‌ను విడుదల చేస్తోంది.2024 సూచీలో మొత్తం 180 దేశాలు ఉండగా. భారత్ 31.28 స్కోరుతో 159వ స్థానంలో ఉంది.చారిత్రక నేపథ్యం యునెస్కో 1991 ఏప్రిల్ 29 నుంచి మే 3 వరకు నమీబియా రాజధాని విండ్‌హూక్‌లో 'ఆఫ్రికాలో పత్రికా స్వేచ్ఛ,స్వతంత్రం' అనే అంశంపై సెమినార్ నిర్వహించింది.మే 3 న పత్రికల స్వేచ్ఛ కోసం కొన్ని సూత్రాలను ప్రతిపాదించారు.దాన్నే విండ్‌హూక్ డిక్లరేషన్‌గా పేర్కొంటారు.దీనికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా ఏటా మే 3న 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం'గా జరుపుకోవాలని 1993,డిసెంబరులో యూఎన్ఓ జనరల్ అసెంబ్లీ తీర్మానించింది.1994 నుంచి ఏటా దీన్ని నిర్వహిస్తున్నారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి





**తోకల శ్రీనివాస్ రెడ్డి దృష్టికి పలు సమస్యలు..**
**పరిష్కరించాలని అధికారులకు ఆదేశం..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,మే03(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ తో పని చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం డివిజన్ పరిధిలోని సారధి యూత్ క్లబ్ జీహెచ్ఎంసీ పార్క్,టీఎన్జీఓఎస్ కాలనీలో పార్క్ సుందరీకరణ పనుల్లో భాగంగా హార్టికల్చర్ సిబ్బందితో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్క్ స్థలాలను పర్యవేక్షించారు.తగిన సలహాలు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఫుట్ పాత్ తో కూడిన ఆహ్లాదకరమైన మొక్కలతో ప్రాంగణంలో ఉండేవిధంగా నీటి సౌకర్యం,పార్క్ మెయింటెనెన్స్ జతపరుస్తూ పనులు వీలైనంత త్వరగా ప్రారంభమయ్యే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు ఎటువంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలని,వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటానన్నారు.ఇప్పటికే డివిజన్లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేశామని,మరిన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ,తాగునీటి పైపులైన్ పనులను చేపట్టనున్నామని పేర్కొన్నారు.డివిజన్లో సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామన్నారు.ఇంకా డివిజన్ లో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ ఆఫీసర్ అశోక్ బృందం,డివిజన్ సారధి యూత్ క్లబ్ సభ్యులు స్థానిక నాయకులు చెన్ రెడ్డి బుచ్చిరెడ్డి సమ్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, లిక్కి వెంకటేశ్వర్ రెడ్డి,అనిల్ రెడ్డి,పాండు యాదవ్ సుధాకర్,శశిధర్ రెడ్డి సాయి శంకర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,కిషోర్,వర్ధన్ రెడ్డి రమేష్ రెడ్డి,సురేష్ అభి సుమంత్,శానిటేషన్ జవాన్,వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఏవీఓపీఏ రంగారెడ్డి జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం





**మణికొండ,మే03(సూర్యరేఖ)** మణికొండలో ఆర్యవైశ్య ఆఫీసర్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షుడు,మహిళా విభాగ అధ్యక్షురాలి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.అధ్యక్షుడిగా బొడ్డు శ్రీధర్,మహిళా విభాగ అధ్యక్షురాలుగా స్రవంతి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ చేత గుర్తు మాట్లాడుతూ...రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఇప్పటికే వాసవి మాత దేవాలయానికి సహకరించడం జరిగిందని తెలిపారు. తమవంతుగా ప్రభుత్వంతో మాట్లాడి ఆర్యవైశ్యులకు మణికొండలో వాసవి మాత అమ్మవారి గుడి సాధన కోసం ప్రభుత్వంతో కూడా మాట్లాడి ఇప్పిస్తానని తెలిపారు. తాను ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్నంతకాలం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి ఒక అమ్మవారి గుడి కట్టాలని సంకల్పమని తెలిపారు. ప్రధానంగా ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలని రాజకీయ పార్టీలను కోరారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్,వ్యాపారవేత్త గందె సుధాకర్ గుప్తా పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

**రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనకు కృషి ..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,మే03(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శనివారం రాజేంద్రనగర్ డివిజన్ సర్వారెడ్డి జంక్షన్,శివరాంపల్లి వద్ద రూ.15.80 లక్షలతో సీసీ రోడ్డు పనులను,ఉప్పర్ పల్లిలో రూ.10.50 లక్షలతో అయ్యప్ప స్వామి టెంపుల్ కు అప్రోచ్ రోడ్డు పనులను,రూ.38 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నట్లు వివరించారు.ఇంత పెద్దయెత్తున అభివృద్ధి పనులు జరుగుతుండడం నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగలేదని వివరించారు మంచినీరు రోడ్లు,వీధిదీపాలు,డ్రైనేజీ వంటి సదుపాయాలు కల్పించేందుకు చొరవ చూపుతున్నామన్నారు. నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీస్తున్నదన్నారు. ఎవరికి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తుందని తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువ అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే వివరించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే పార్టీ శ్రేణులను కోరారు. అదేవిధంగా రోడ్లు,మౌలిక సదుపాయాలు విద్య, వైద్యం మెరుగుపరచడమే తన ప్రాథమిక లక్ష్యమని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నియోజకవర్గంలో మనం చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్,సర్కిల్ ఈఈ నరేందర్ గౌడ్ గుడిమల్కాపురం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్ పడమటి శ్రీధర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి,లక్ష్మణ్ ముదిరాజ్,రగడంపల్లి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్




**రాజేంద్రనగర్,మే03(సూర్యరేఖ)**రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అత్తాపూర్ బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్లో 14 మంది విద్యార్థులు పదవ తరగతిలో టాపర్ గా నిలువడం సంతోషంగా ఉందని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ రాజేందర్‌రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ నర్సింహ్మలు అన్నారు.శ్రీ చైతన్య స్కూల్ లో చదువుకొని గొప్ప స్థాయికి రానున్న రోజుల్లో వెళ్లాలని విద్యార్థులను సన్మానించారు.అనంతరం విద్యార్థిని దృతుశ్రీ మాట్లాడుతూ...శ్రీ చైతన్య పాఠశాలలో తాము నేర్చుకుంది క్రమశిక్షణతో పాటు తల్లిదండ్రులను గురువులను గౌరవించడం,అదేవిధంగా ఉపాధ్యాయులు తమకు మంచి చదువుతో పాటు జీవితంలో ఎలా ముందుకు కొనసాగాలనే విషయాలను కూడా కొన్నిసార్లు స్కూల్లో సమయం ఉన్న టైంలో చెప్పేవారన్నారు. సమయం ఉన్నప్పుడల్లా విద్యా పాఠాలు నేర్పిన గురువులను కలిసే ప్రయత్నం కూడా చేస్తామని,వారు చెప్పిన పాఠాలతో పాటు వారికి ఎప్పుడు రుణపడి ఉంటామని విద్యార్థి దృతుశ్రీ వివరించారు.

## మణికొండ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వీధి వ్యాపారుల చట్టంపై అవగాహన..





**మణికొండ,మే03(సూర్యరేఖ)**మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు స్థానిక వీధి వ్యాపారస్తులతో చిట్ చాట్ చేస్తూ వారికి వీధి వ్యాపారుల చట్టం గురించి పూర్తి అవగాహన కల్పించారు.చట్టభద్రతతో కలిగే వారి హక్కుల గురించి తెలియజేస్తూ అందుకు గాను ప్రభుత్వాల ద్వారా వీధి వ్యాపారుల బ్రతుకుదెరువు భద్రత కల్పించడం చట్టబద్ధత కల్పించడం అన్నీ వివరంగా కూలకంశంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ సీతారాం ధూళిపాళ,కుంభగల్ల ధనరాజ్ గుట్టమీది నరేందర్,సంగం శ్రీకాంత్,యాలాల కిరణ్,జై రామ్ భాను చందర్,సుమనళిని,బెన్నీ,షేక్ ఆరీఫ్,చెరుకూరి బాలాజీ,ఎస్ రేఖ, అశ్వక్ అలీ,ఆరిఫ్ మహమ్మద్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో వర్క్‌షాపు..

**అటల్ బిహారీ వాజ్ పాయి మెమెంటోతో వై.శ్రీధర్ ని సన్మానం..**



**రాజేంద్రనగర్,మే03(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లా వర్క్ షాప్ శంషాబాద్ ఎలైట్ హోటల్లో జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర సంరచన కన్వీనర్ ఎండల లక్ష్మీ నారాయణ హాజరై మార్గదర్శనం చేశారు.అటల్ బిహారీ వాజ్ పాయి శత జయంతి సందర్భంగా సీనియర్ నాయకులను గుర్తించి చిన్ననాటి నుంచి 1986 నుంచి పార్టీకి పనిచేస్తూ రాజేంద్రనగర్ మున్సిపాలిటీ యువ మోర్చ అధ్యక్షుడు 2000 సంవత్సరంలో కౌన్సిలర్ గా అంచెలంచెలు ఎదిగి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వై.శ్రీధర్ పని చేసినట్లు వివరించారు.అటల్ బిహారీ వాజ్ పాయి మెమెంటోతో వై.శ్రీధర్ ని సన్మానం చేశారు.అందుకు రాష్ట్ర,జిల్లా పార్టీకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్,అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పేదల కల నెరవేర్చే విధంగా అధికారులు పనిచేయాలి






రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా,మే03(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం పేదోళ్ల కలను నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నిబద్ధతతో మీ విధులను నిర్వహించి లక్ష్యాలను అధిగమించాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం హెచ్ఐసిసిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో నూతనంగా నియమించిన హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లకులకు శిక్షణ అనంతరం నియామక పత్రాలను రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా పని చేసి తమ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ పథకం విజయవంతం కావడానికి మీరు శాయశక్తుల కృషి చేస్తూ ఎలాంటి ఒత్తిడులకు తల్గొకుండా క్షేత్రస్థాయిలో పని చేయాలని వివరించారు. ఇళ్ళు లేని నిరుపేదలను గుర్తించి జాబితాను సిద్ధం చేయడం జరిగిందని మొదటి విడతగా 4 లక్షల 50 వేల ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం రూ.22 వేల కోట్లను కేటాయించిందని రానున్న మూడు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు. మాపై ఎన్ని ఒత్తిళ్లు వచ్చిన మెరిట్ ప్రతిపాదికన సివిల్ ఇంజనీర్లను ఎంపిక చేయటం జరిగిందని ఆ నమ్మకాన్ని మీరు నిర్వర్తించాలని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యానికి అవకాశం లేకుండా సకాలంలో పూర్తి చేసి వాటి నిర్మాణాల దశలలో లబ్ధిదారులకు చెల్లింపులు జరగాలని ఆయన అన్నారు. అనంతరం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల పదోన్నతి పొందిన 11 మంత్రి గ్రేడ్- నుండి గ్రేడ్-సబ్ రిజిస్ట్రార్లకు పదోన్నతి పత్రాలను మంత్రి అందజేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ సెక్రెటరీ బుద్ధ ప్రసాద్,డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎన్ఎసి హరిచందన, ఇతర అధికారులు కొత్తగా నియమించబడిన ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కులగణన చట్టాన్ని స్వాగతించిన బహుజన్ సమాజ్ పార్ట సెంట్రల్ స్టేట్ కో- ఆర్డినేటర్ నిషాని రామచంద్రం



**మందమర్రి,మే03(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు కులగణన చేయాలని చట్టం చేయడం పట్ల బహుజన్ సమాజ్ పార్టీ స్వాగతిస్తుందని సెంట్రల్ స్టేట్ కో-ఆర్డినేటర్ రామచంద్ర తెలిపారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ముందుగా పహెల్గా ఉగ్రదాడి మృతులకు ఆత్మ శాంతి చేకూరాలని,దాడికి కారణమైన ఉగ్రవాదులను అణచివేసేందుకు పాకిస్తాన్ దేశానికి బుద్ధి చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ సాగతిస్తుందని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేయడానికి చట్టాన్ని రూపొందించిందని, దీనికి కూడా బహుజన్ సమాజ్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్ల కాలంలో ఈనాడు కులగనన చేయలేదని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోకుల గణన చేసిందని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం తప్పుల తడకతో బీసీలకు అన్యాయం చేసే విధంగా వారి జనాభా సంఖ్యను తగ్గించి చూపించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బీసీలకు ఎప్పుడైనా అన్యాయమే జరిగిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో మంచిర్యాల జిల్లాలోని ఎమ్మెల్యేలు కూడా అదే పతంలో నడుస్తున్నారని,అభివృద్ధి అనేది మచ్చుకైనా కానరావడం లేదన్నారు. బీసీల అభివృద్ధి మంచిర్యాల జిల్లా అభివృద్ధి కోసం పోరాటం చేసేందుకు బహుజన్ సమాజ్ పార్టీని మరింత పటిష్టపరుస్తామని నియోజకవర్గ మండల గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్,నాయకులు గాజుల శంకర్,దుర్గం రాజశేఖర్,కుమ్మరి కృష్ణ చైతన్య, సతారపు నారాయణ,ఎంజి జోసెఫ్,బ్యాగరీ ఈశ్వర్,బూడిద మల్లేష్,ఎన్ రెడ్డి తిరుపతి,గద్దల వినోద్,బూడిద అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

# 8న హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభం



**హైదరాబాద్ :** భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుంది హైడ్రా. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం హైడ్రా విభాగానికి మరిన్ని అధికారాలు అప్పగించింది. కొన్ని రోజుల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా.. త్వరలోనే నగరంలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో భాగంగా.. ఈ నెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి రేవంత్ సర్కార్ గతంలోనే ఉత్తర్వులు జారీ చేసింది. బుద్ధభవన్‌లోని బీ-బ్లాక్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. అలానే హైడ్రాకి విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం రేవంత్ సర్కార్ ఇప్పటికే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. హైడ్రా ఏర్పాటుపై ప్రశ్నలు రావడంతో.. సర్కార్ జీహెచ్ఎంసీ చట్టం 1955ను సవరించింది. నగరంలోని జలాశయాలు, ఇతర ఆస్తులను కాపాడేందుకు అధికారిని లేదా సంస్థను ఏర్పాటు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెడుతూ.. జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374 బి సెక్షన్‌ను చేర్చింది. ఇక త్వరలో ప్రారంభం కానున్న హైడ్రా పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్ఓగా ఏసీపీ స్థాయి అధికారి ఉండనున్నట్లు సమాచారం. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం అంతా హైడ్రా పోలీసు స్టేషన్ పరిధిలోనికి రానున్నట్లు తెలుస్తుంది. ఓఆర్ఆర్ లోపల ఎక్కడ ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జా అయినా.. ఇకపై హైడ్రా పోలీసు స్టేషన్‌లోనే కేసులు నమోదు చేయనున్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ రాకతో.. ఇకపై నగరంలో.. చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూముల వ్యవహారంలో జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు, అధికారులు నేరుగా హైడ్రా పోలీస్ స్టేషన్‌లోనే ఫిర్యాదు చేయవచ్చు. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ పోలీసు స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్‌కు బదిలీ అయ్యే అవకాశం ఉంది. హైడ్రా పోలీసు స్టేషన్ వల్ల ఈ కేసులు తర్వగా పరిష్కారం అయ్యే అవకాశం కూడా ఉంది అంటున్నారు

## మోడల్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**మందమర్రి,మే03(సూర్య రేఖ)** మందమర్రి పట్టణంలోని తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్ మీడియట్ లో చేరేందుకు విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మోడల్ కళాశాలలోని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు,కళలు,సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ చూపుతున్నారని,రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటుతూ జిల్లాలో టాప్ ర్యాంకులు సాధించి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో 10 వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 5 నుండి 20 వ తారీకు వరకు అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపీసీ, బైపిసి,సిఈసి ఎంఈసిలలో ప్రతి గ్రూప్ లో 40 సీట్లు ఉన్నాయని,దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు వచ్చిన మెరిట్ ఆధారంగా ఆయా గ్రూప్ లలో సీట్లు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి రుసుము లేకుండా ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని,ఎంపికైన విద్యార్థుల జాబితా ఈ నెల 26 న మోడల్ కాలేజీలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కలదని,ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు.

## నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలి..

జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా,మే03(సూర్యరేఖ)** నీట్-2025 పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...మే 4న (ఆదివారం) నిర్వహించే నీట్ పరీక్షకు రంగారెడ్డి జిల్లాలో 19 కేంద్రాలను గుర్తించడం జరిగిందని,6 వేల 964 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు 144 సెక్షన్ విధించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి అడ్మిట్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పిస్తే ఎలాంటి వస్తువులు కూడా తీసుకురాకూడదని కలెక్టర్ సూచించారు. వేసవి కాలం అయినందున పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు సౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ సిబ్బందిని నియమించి అక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్షకు వచ్చే అభ్యర్థులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.

## జలమండలిపై పురపాలక శాఖ సెక్రటరీ ఇలంబర్తి సమీక్ష..



**హైదరాబాద్,మే03 (సూర్యరేఖ)** జలమండలిలో పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు, మంచినీటి సరఫరా మురుగునీటి వ్యవస్థ నిర్వహణపై రానున్న మూడు సంవత్సరాలను లక్ష్యంగా చేసుకుని చేపట్టాల్సిన కార్యాచరణపై పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇలంబర్తి సమీక్ష నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన ఈ సమీక్షా సమావేశానికి ఎండీ అశోక్ రెడ్డితో పాటు,ఈడీ మయాంక్ మిట్టల్ డైరెక్టర్లు,ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి జలమండలిలో పురోగతిలో ఉన్న వివిధ ప్రాజెక్టులు, బోర్డులోని వివిధ విభాగాలు వాటి పనితీరు, నగరానికి నీటి సరఫరా ఎస్టీపీలు, మురుగు శుద్ధి నిర్వహణతో పాటు..భవిష్యత్తు ప్రణాళికలు, ప్రాజెక్టుల గురించి వారికి వివరించారు. అలాగే జలమండలిలో చేపట్టిన వివిధ సంస్కరణలు, రెవెన్యూ,ఐటీ,ట్యాంకర్ బుకింగ్- డెలివరీ,మెట్రో కస్టమర్ కేర్,స్కాడా సిస్టం,పని చేసే ప్రాంతాల్లో కార్మికుల కోసం జలమండలి చేపట్టే రక్షణ చర్యలతో పాటు..ఇప్పటి దాకా చేపట్టిన ప్రాజెక్టులు కృష్ణా, గోదావరి,హడ్కో రిజర్వాయర్లు,ఓఆర్ఆర్ ఫేజ్- 1,2 ప్రాజెక్టులు,మురుగు శుద్ధి కోసం చేసే ఎస్టీపీల ప్రాజెక్టుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమీక్షంలో సెక్రటరీ ఇలంబర్తి..రానున్న మూడు నెలలు..సంవత్సరంలో జలమండలి చేపట్టే వివిధ ప్రాజెక్టులు,తాగునీరు సీవరేజ్ నిర్వహణపై కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అలాగే జలమండలి వేసవి కార్యాచరణపై చర్చించిన సెక్రటరీ నగరంలో టాంకర్ బుకింగ్,డెలివరీల సరళి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ మయాంక్ మిట్టల్,ప్రాజెక్ట్ డైరెక్టర్లు సుదర్శన్,శ్రీధర్, ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి,పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్,సీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.



# 'హిట్ 3'తో రెండు రికార్డులు బ్రేక్ చేసిన నాని

హీరో నాని నుంచి లేటెస్ట్ గా 'హిట్ 3' సినిమా వచ్చింది. మే 01న రిలీజైన ఈ చిత్రానిక రెండు రోజుల్లోనే రూ.62 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు వచ్చాయి. మూవీపై కొందరికి నచ్చనప్పటికీ.. ఓవరాల్ గా మాత్రం థియేటర్లకు జనాలు వెళు_న్నారు. ఈ క్రమంలోనే నాని రెండు సరికొత్త రికార్డ్స్ సృష్టించాడు. గత కొన్నాళ్ల నుంచి తన ప్రతి సినిమాతో ఆకట్టుకుంటున్న నాని.. ఓవర్సీస్ అంటే విదేశాల్లోనూ తెలుగు ప్రేక్షకుల్ని ఫుల్ గా ఎంటర్ టైన్ చేస్తున్నాడు. హిట్ 3తో వరసగా 11వ సారి మిలియన్ మార్క్ వసూళ్లు సాధించాడు. ఈ క్రమంలోనే మహేశ్ బాబు సరసన చేరాడు. ఇంతకు ముందు మహేశ్ ఈ ఘనత సాధించాడు. మరోవైపు 5 కంటే ఎక్కువగా 1.5 మిలియన్ డాలర్ వసూళ్లు సాధించిన హీరోగానూ నాని నిలిచాడు. ఈ లిస్టులో ఇంతకు ముందు మహేశ్ బాబు, ప్రభాస్, అల్లు అర్జున్, ఎన్టీఆర్ ఉన్నారు. ఇప్పుడు నాని కూడా వాళ్లతో చేరిపోయాడు. నాని అందరూ మీడియం రేంజ్ హీరో అంటున్నారు గానీ ఓవర్సీస్ లో వసూళ్లు చూస్తుంటే స్టార్ హీరోలకు ఏ మాత్రం తగ్గట్లేదని అనిపిస్తుంది. హిట్ 3 విషయానికొస్తే.. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కంటే వయలెన్స్ ఎక్కువుందనే టాక్ వస్తోంది. నాని కూడా ఈ విషయం ముందే చెప్పాడు. కాబట్టి ఈ తరహా రక్తపాతం సినిమాలు నచ్చేవాళ్లు హిట్ 3కి వెళ్తున్నారు. దీని తర్వాత అంటే త్వరలో 'ద ప్యారడైజ్' సెట్స్ లో నాని అడుగుపెట్టబోతున్నాడు. అనంతరం డైరెక్టర్ సుజీత్ తో ఓ మూవీ చేస్తాడు.



# అల్లు అర్జున్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్ కోసం బరిలోకి దిగిన ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన తదుపరి చిత్రం కోసం సన్నద్ధమవుతున్నారు. కోలీవుడ్ సంచలన దర్శకుడు అట్లీ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా కసరత్తులు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ యొక్క స్క్రిప్ట్ కూడా పూర్తయింది. అంతేకాకుండా, అల్లు అర్జున్ ఈ చిత్రంలో మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్ లాయిడ్ స్టీవెన్స్ ఈ సినిమా కోసం అల్లు అర్జున్‌కు శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. స్టీవెన్స్‌కు టాలీవుడ్‌లో మంచి అనుభవం ఉంది. గతంలో ఆయన ఎన్టీఆర్, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో కలిసి విజయవంతమైన చిత్రాలకు పనిచేశారు. టాలీవుడ్ సర్కిల్లో ఆయన అనుభవజ్ఞులైన ఫిట్‌నెస్ నిపుణులు. అయితే తాను అల్లు అర్జున్‌తో పని చేయబోతున్నట్లు స్టీవెన్స్ వెల్లడించాడు. ఈ విషయాన్ని స్వయంగా లాయిడ్ స్టీవెన్స్ ఈరోజు - ద్వారా ధృవీకరించారు. అల్లు అర్జున్‌తో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఏఏ22 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఒక శక్తివంతమైన డాన్ మరియు మాఫియా నేపథ్యంలో సాగుతుందని సమాచారం. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. భారీ బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. యువ తమిళ సంగీత దర్శకుడు సాయి అభ్యంక్కర్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అల్లు అర్జున్ మరియు అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై టాలీవుడ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. లాయిడ్ స్టీవెన్స్ రాకతో అల్లు అర్జున్ సరికొత్త లుక్‌లో కనిపించనున్నారని అభిమానులు ఆశిస్తున్నారు.



# ఓటీటీలో రాబిన్?హుడ్.. ప్రకటనతో క్లారిటీ

నితిన్, శ్రీలీల హీరోహీరోయిన్లుగా నటించిన రాబిన్?హుడ్ మూవీ ఓటీటీలోకి రానుంది. ఈ ఏడాదిలో మార్చి 28న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌గా నిలిచింది. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మంచి అంచనాలతో థియేటర్స్‌లోకి వచ్చింది. అయితే, మొదటిరోజే మిక్స్ టాక్ రావడంతో అనుకున్నంత కలెక్షన్స్ రాబట్టలేకపోయింది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేనీ, రవిశంకర్ ఈ మూవీని నిర్మించారు. ఇందులో నితిన్, శ్రీలీలతో పాటు రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిశోర్, కేతిక శర్మ మెప్పించగా.. ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ క్యామియో రోల్‌తో కనిపించారు. రాబిన్?హుడ్ సినిమా జీ తెలుగు టీవీ ఛానెల్?లో మే 10వ తేదీన సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్నట్లు ఒక పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుంది. అయితే, జీ5 అప్‌కమింగ్ సినిమాల విభాగంలో మే 10న ఓటీటీ విడుదల కానుందని ఒక ప్రకటన ఉంది. కొద్దిరోజులుగా జీ నెట్‌వర్క్ ఇలాంటి స్ట్రాటజీనే అమలు చేస్తోంది. కొత్త సినిమాలను టీవీ ప్రీమియర్, ఓటీటీ స్ట్రీమింగ్‌కు ఒకేసారి విడుదల చేస్తుంది. గతంలో సంక్రాంతికి వస్తున్నాం సినిమా విషయంలో కూడా ఇదే ప్లాన్‌ను జీ తెలుగు అమలు చేసింది. ఇప్పుడు రాబిన్‌హుడ్ చిత్రం విషయంలోనూ దానిని అమలు చేస్తున్నట్లు అర్థం అవుతుంది. మే 10 నుంచి జీ తెలుగు ఓటీటీలో ఈ మూవీ స్ట్రీమింగ్ కానున్నట్లు ఫైనల్ అయింది. సుమారు రూ. 50కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ. 10 కోట్లు కూడా రాబట్టలేదని టాక్. రామ్ (నితిన్) అనాథ. చిన్నప్పుడు అతన్ని ఓ పెద్దాయన హైదరాబాద్‌లోని ఓ అనాథ ఆశ్రమంలో చేర్పిస్తాడు. అక్కడ తినడానికి తిండిలేక ఇబ్బందిపడుతున్న తోటి పిల్లల కోసం దొంగగా మారతాడు. పెద్దయ్యాక 'రాబిన్‌హుడ్' పేరుతో ధనవంతుల ఇళ్లలో చోరీలు చేస్తుంటాడు. అతన్ని పట్టుకోవడం కోసం రంగంలోకి దిగిన పోలీసు అధికారి విక్టర్(షైన్ చాం టాకో) ఈగోని దెబ్బతీస్తూ ప్రతిసారి దొరికినట్లే దొరికి తప్పించుకుంటాడు. దీంతో విక్టర్ రాబిన్‌ని పట్టుకోవడమే టార్గెట్‌గా పెట్టుకుంటాడు.



# ఎవరినీ బాధపెట్టే ఉద్దేశం తనకు లేదు

## ట్రైబల్ వ్యాఖ్యలపై క్షమాపణలు తెలిపిన విజయ్ దేవరకొండ

టాలీవుడ్ సినీ నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయిన విషయం తెలిసిందే. గత నెల 26న జరిగిన తమిళ హీరో సూర్య నటించిన 'రెట్రో' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. ట్రైబల్ అనే పదం వాడడు. అయితే ఈ వ్యాఖ్యలు ఆదివాసులను అవమానించేలా ఉన్నాయని ట్రైబల్స్ లాయర్స్ అసోసియేషన్ బాపూనగర్ అధ్యక్షుడు కిషన్‌రాజ్ చౌహాన్ ఆరోపించడంతో పాటు హైదరాబాద్ లోని ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గిరిజనులను అవమానించేలా మాట్లాడడం దారుణమని, విజయ్ దేవరకొండపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు ఈ వ్యాఖ్యలను పలు ఆదివాసి సంఘాలు తప్పుబట్టడమే కాకుండా క్షమాపణలు చెప్పాలని కోరాయి. తాజాగా ఈ వివాదంపై విజయ్ దేవరకొండ క్షమాపణలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా షెడ్యూల్డ్ తెగల వారిని తాను ఎంతో గౌరవిస్తానని, వారిని దేశంలో అంతర్భాగంగా భావిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఎవరినీ బాధపెట్టే లేదా లక్ష్యంగా చేసుకునే ఉద్దేశం తనకు ఏమాత్రం లేదని విజయ్ తేల్చి చెప్పారు. అలాగే దేశం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చే సమయంలో, తన సోదరుల వలె భావించే భారతీయులలో ఏ ఒక్క వర్గాన్ని కూడా తాను ఉద్దేశపూర్వకంగా ఎలా వేరు చేస్తానని ఆయన ప్రశ్నించారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,